VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 364, పేజీలు - 08

బుధవారం, మే 28, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## రెండో విడత పద్మ పురస్కారాలు

**- శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

2లో..



## రాజీవ్ యువ వికాసం పథకంపై భట్టి కీలక ప్రకటన

**- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క సమీక్ష**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా యువతకు ప్రయోజనం

2లో..



## జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**- జాతీయ పతాకం, పార్టీ పతాకాలు ఎగురవేయాలని కేటీఆర్ పిలుపు**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో

2లో..

## దేశవ్యాప్తంగా 106 శాతం అధిక వర్షపాతం నమోదు

**- ఐఎండీ తాజా అప్ డేట్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** యావత్ భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2025 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం కీలక ప్రకటన చేసింది. దేశ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఊరటనిస్తూ, ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో (జూన్ నుంచి సెప్టెంబర్ వరకు) దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తన తాజా నివేదికలో స్పష్టం చేసింది. ఇది వ్యవసాయ రంగానికి, నీటి లభ్యతకు శు భవార్త అయినప్పటికీ, వాతావరణ సంబంధిత సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కూడా సూచించింది. దేశవ్యాప్తంగా సగటు

2లో..



# తెలంగాణలో కవిత కొత్త పార్టీ.?

**- ఆ శక్తియుక్తులు కవితకు ఉన్నాయా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కల్వకుంట్ల కవిత. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు. తెలంగాణలో ఇక చెప్పనక్కరలేదు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న ప్రతీ ఒక్కరికీ కవితకు ఉద్యమ రాజకీయాలు, తెలంగాణ రాజకీయాలతో ఉన్న సంబంధాలు తెలుసు. అయితే మైడియర్ డాడీ అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ ఇప్పుడు సంచనలమైంది. బీఆర్ఎస్ పార్టీ చీలుతుందా అన్న చర్చ దగ్గరి నుంచి కవిత కొత్త పార్టీ పెట్టేస్తున్నారనే వార్తలు చక్కర్లు కొట్టే స్థాయికి చేరాయి. అయితే బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుందన్నది మాత్రం ఆమె లేఖ ద్వారానే బహిర్గతమైంది. అయితే ఇప్పటి వరకు దీనిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడటం మినహా అందరూ సైలెంట్ గా ఉన్నారు. ఈ అంశాలపై చర్చించేందుకు కేసీఆర్ నుంచి కవితకు ఎలాంటి పిలుపు రాలేదు. అయితే కేసీఆర్ దూతలుగా రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, పార్టీ లీగల్ సెల్ ఇంఛార్జి గండ్ర మోహన్ రావు మూడు గంటల పాటు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో తన లేఖను బయటపెట్టిన వ్యక్తులెవరో తెల్చాలని, తన రాజకీయ భవిష్యత్తుపై హామీ ఏంటని, పార్టీలో తన స్థానం ఏంటని కవిత ప్రశ్నించినట్లు తెలిసింది. కేసీఆర్‌తో నేరుగా చర్చించాలని తాను అనుకుంటున్నట్లు వారితో కవిత చెప్పినట్లు సమాచారం. రానున్న రోజుల్లో దీనిపై బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఏం నిర్ణయం తీసుకుంటారు. ఒక వేళ ఈ విషయంలో ఆయన మౌనం దాల్చితే కవిత ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడే చెప్పలేం. అయితే ఒక వేళ ఈ చర్చలు విఫలమై కవిత పార్టీ పెడితే ఎలా ఉంటుంది.? అసలు పార్టీ పెట్టే శక్తి కవితకు ఉందా.?

2లో..

## ఉగ్రవాదం పాక్ యుద్ధ వ్యూహం

**- బదులిచ్చేందుకు ఎప్పుడూ సిద్ధమే**



**గాంధీనగర్ (ప్రశ్న న్యూస్)** పాకిస్థాన్ ఆచరిస్తున్న ఉగ్రవాదం ఉద్దేశపూర్వక యుద్ధ వ్యూహమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. భారత్ ఆ వ్యూహాన్ని తిప్పికొట్టడానికి గట్టిగా బదులిస్తుందని స్పష్టంచేసారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గుజరాత్ అర్బన్ గ్రోత్ స్టోరీ 20వ సంబరాల్లో పాల్గొంటూ ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ముష్కరుల అంత్యక్రియలను పాక్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించిందని మోదీ దుయ్యబట్టారు. ఉగ్రవాదుల శవపేటికలపై పాక్ జాతీయజెండా కప్పటంతోపాటు సైన్యం

3లో..

## కార్యకర్తలే మా అధినేతలు, వారే మా ప్రాణం



- కడపలో ప్రారంభమైన టీడీపీ మహానాడు, తొలిరోజు ప్రసంగించిన చంద్రబాబు
- పార్టీకి కార్యకర్తలే అసలైన యజమానులని ఉద్ఘాటన
- వారి త్యాగాలను వృథా పోనివ్వమని, అండగా ఉంటామని భరోసా
- సంక్షేమం, అభివృద్ధిలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని వెల్లడి
- రాబోయే ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు గెలవాలని పిలుపు
- గత ప్రభుత్వ పాలనపై విమర్శలు, భవిష్యత్ ప్రణాళికల వెల్లడి

కడప (ప్రశ్న న్యూస్) దేశ వ్యాప్తంగా ఎన్నో రాజకీయ పార్టీలున్నా మహానాడు లాంటి కార్యక్రమంతో నేతలు ప్రజల మంచి చెడులపై చర్చించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి,

3లో..



## తెలుగు ప్రజల భవిష్యత్ కోసం 6 శాసనాలు

**- మహానాడులో నారా లోకేష్ కీలక ప్రకటన**



**కడప (ప్రశ్న న్యూస్)** పార్టీ మూల సిద్ధాంతం స్ఫూర్తితో ప్రస్తుత ప్రజా అవసరాలకు అనుగుణంగా కీలక విధానపరమైన మార్పులు తీసుకురావాలి, ఇందుకోసం ఆరు శాసనాలను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

2లో..

## తెలంగాణ కాంగ్రెస్‌లో రహస్య భేటీల కలకలం

**- మంత్రి పదవుల డిమాండ్**

**- రంగంలోకి మీనాక్షి నటరాజన్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రివర్గాన్ని విస్తరించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఏడాదిన్నరగా ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఐదు స్థానాలను భర్తీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. సామాజికవర్గాల వారీగా అవకాశం కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొంత మంది ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా గ్రూపు భేటీలు నిర్వహిస్తున్నారు. రహస్య సమావేశాలు నిర్వహించి ఆ సమాచారాన్ని లీక్ చేస్తున్నారు.

### అసలైన మాదిగ వర్గానికి చాన్స్ ఇవ్వాలంటున్న నేతలు

తాజాగా మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రి పదవి ఇవ్వాలని కొంత మంది నేతలు సమావేశమయ్యారు. వారిలో కొంత మంది తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఇప్పటికే మంత్రివర్గంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన దామోదర్ రాజనర్సింహకు చోటు ఉంది.

2లో..

## సినిమా థియేటర్లలో ధరలన్నీ అందుబాటులో ఉండాలి

**- పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు**

- థియేటర్ల బంద్ వెనుక శక్తులపై విచారణకు ఆదేశించిన పవన్ కల్యాణ్
- జనసేన నేతలున్నా చర్యలు తప్పవన్న పవన్ కల్యాణ్
- టికెట్ ధరల గురించి ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలని స్పష్టీకరణ
- తన సినిమాకు కూడా ఇదే వర్తిస్తుందన్న డిప్యూటీ సీఎం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ప్రకటన చేశారు. సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. సినిమా హాళ్లల్లో ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని, ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇక కొత్త చిత్రాలు విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు,

3లో..



## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

**- సీఎం రేవంత్ సంచలన నిర్ణయం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఓ మెట్రోపాలిటన్ సిటీ. నిత్యం ట్రాఫిక్, వాహనాల రద్దీ కారణంగా నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ లో మెట్రో రైలు సదుపాయం ఉన్నా రద్దీ మాత్రం రోజురోజుకూ పెరిగిపోతోంది.

3లో..

## కేసీఆర్ రాజకీయం అనూహ్యం

**- కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరవ్వాలని నిర్ణయం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి చీఫ్ కేసీఆర్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు నిర్ణయించుకున్నారు. జూన్ ఐదో తేదీన హాజరు కావాలని కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. హాజరు కాకపోతే అక్కడేదో తప్పు జరిగిపోయిందని దానికి కేసీఆరే బాధ్యుడని అందుకే తప్పించుకుంటున్నారన్న ప్రచారం జరుగుతుంది. అందుకే

3లో..



## హైదరాబాద్‌లో కొత్తగా 50 రేషన్ షాపులు

**- పెరగనున్న కార్డుల సంఖ్యతో పెంచాలని నిర్ణయం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ఊపందుకుంది. చాలా ప్రాంతాల్లో కార్డుల మంజూరు మొదలయ్యింది. ఇక హైదరాబాద్ మహానగరంలో త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. నూతన కార్డుల మంజూరు తర్వాత లబ్ధిదారుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్న గ్రేటర్ అధికారులు కీలక

3లో..

# రెండో విడత పద్మ పురస్కారాలు

ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులతో పాటు మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా జరిగిన రెండో విడత కార్యక్రమంలో మరికొందరు ప్రముఖులు ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి శోభన పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వి. రాఘవేంద్రాచార్య పంచముఖి (సాహిత్యం, విద్య), ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ (సాహిత్యం, విద్య) కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌కు పద్మభూషణ్ పురస్కారం లభించింది.

# రాజీవ్ యువ వికాసం పథకంపై భట్టి కీలక ప్రకటన

చేకూర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం, జూన్ 15వ తేదీ తర్వాత ఎంపికైన యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 5 లక్షల మంది యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు భట్టి విక్రమార్క వివరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలలోపు విలువ గల చిన్న యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా యువత ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు జరుగుతాయని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాలతో పాటు, నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండల కేంద్రాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంబరాలు జరపాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జరిగే ప్రధాన కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పాల్గొని జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరిస్తారని వెల్లడించారు. ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.అదేవిధంగా, రాష్ట్రంలోని అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో జిల్లా అధ్యక్షుల నేతృత్వంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగురవేసి సంబరాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కేంద్రాలతో పాటు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లోనూ జాతీయ పతాకాన్ని, గులాబీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "14 ఏళ్ల అలుపెరగని పోరాటం, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలి" అని తెలిపారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారమైందని ఆయన గుర్తు చేశారు.

"కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా దిక్సూచిగా నిలిచింది" అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభాల్లా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకూ గర్వకారణమని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా ఈ వేడుకల్లో పాల్గొని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలను విజయవంతం చేయాలని కేటీఆర్ కోరారు.

# దేశవ్యాప్తంగా 106 శాతం అధిక వర్షపాతం నమోదు

వర్షపాతం దీర్ఘకాలిక సగటు (ఎల్‌పీఏ)లో 106 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది, ఇందులో 4 శాతం అటూఇటూగా హెచ్చుతగ్గులు ఉండొచ్చని తెలిపింది. ఈ అంచనాలు ఫలవంతమైన వ్యవసాయ సీజన్‌కు, మెరుగైన నీటి నిల్వలకు ఆశాజనకంగా ఉన్నాయి. ముఖ్యంగా, వ్యవసాయ ఉత్పత్తిలో కీలకమైన మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వాయవ్య భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే సూచనలున్నాయి. అయితే, ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఇది ఆ ప్రాంత పర్యావరణ వ్యవస్థలు, వ్యవసాయంపై కొంత ఆందోళన కలిగిస్తోందని నివేదిక తెలిపింది.దేశంలోని వర్షాధార వ్యవసాయ ప్రాంతాలైన రుతుపవన కోర్ జోన్‌లో కూడా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుందని అంచనా వేయడం ఖరీఫ్ పంటల సీజన్‌కు బలమైన పునాది వేస్తుందని ఐఎండీ వివరించింది. రుతుపవనాల తొలి నెల అయిన జూన్ 2025లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తెలిపింది. దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, వాయవ్య, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం నుంచి అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఈ తొలి వర్షాలు విత్తనాలు వేయడానికి, భూగర్భ జలాల పునరుద్ధరణకు చాలా ముఖ్యమైనవి.జూన్ నెల ఉష్ణోగ్రతల విషయానికొస్తే, దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే, వాయవ్య, ఈశాన్య భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండొచ్చని అంచనా. చాలా ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని, మధ్య భారతదేశం, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వాయువ్య, మధ్య, తూర్పు భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వడగాలుల రోజుల సంఖ్య సాధారణం కంటే తక్కువగా ఉంటుందని, ఇది వేసవి ఆరంభంలో తీవ్రమైన వేడి సంఘటనల ప్రమాదాన్ని తగ్గిస్తుందని ఐఎండీ తెలిపింది.పసిఫిక్ మహాసముద్రంలో తటస్థ ఎల్ నినో-సదరన్ ఆసిలేషన్ (ఈఎన్ఎస్ఓ) పరిస్థితులు, తటస్థ హిందూ మహాసముద్ర ద్విధ్రువ (ఐఓడీ) పరిస్థితులు ఈ అనుకూల అంచనాలకు దోహదం చేస్తున్నాయని వాతావరణ నిపుణులు తెలిపారు. అయితే, రుతుపవనాల కాలంలో బలహీనమైన ప్రతికూల ఐఓడీ అభివృద్ధి చెందే అవకాశం ఉందని నమూనాలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితులు తీవ్రంగా లేనప్పటికీ, రుతుపవనాల ప్రవర్తనను సూక్ష్మంగా ప్రభావితం చేయగలవు కాబట్టి వీటిని నిశితంగా పరిశీలిస్తామని ఐఎండీ చెప్పింది.

## తెలంగాణ కాంగ్రెస్‌లో

# రహస్య భేటీల కలకలం

అయితే ఆయన ఉపకులానికి చెందిన వారని ఈ ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకే అసలైన మాదిగ వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలంటున్నారు. మరో వైపు మాల వర్గానికి చెందిన వివేక్ పేరు ప్రధానంగా మంత్రి పదవి రేసులో ఉంది.

### తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్న సీనియర్ నేతలు

ఇతర వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు కూడా తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. హైకమాండ్ పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పదవుల భర్తీ విషయంలో హైకమాండ్ తో చర్చించి వచ్చారు. చాలా కాలంగా పలువురు నేతలు తమకు మంత్రి పదవులు ఇవ్వాల్సిదేనని పట్టుబడుతున్నారు. రాజగోపాల్ రెడ్డి బెదిరింపు తరహా వ్యాఖ్యలు కూడాచేశారు. నల్లగొండ జిల్లా ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నారు. వారిద్దరూ రెడ్డి వర్గానికి చెందిన వారే. రాజగోపాల్ రెడ్డి కూడా మంత్రి పదవి అడుగుతున్నారు. ఆయన సోదరుడు కూడా మంత్రిగా ఉన్నారు. ఇక పార్టీనే అంటి పెట్టుకుని ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రేమ్ సాగర్ రావు వంటి వారు కూడా ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అని ప్రశ్నిస్తున్నారు.

### న్యాయం చేస్తామని చెబుతున్న మీనాక్షి నటరాజన్

ఈ సామాజికవర్గాల పరిస్థితులే కాదు చాలా వరకూ ప్రాంతాల సమీకరణాలు చూసుకోవాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాకు కలిపి ఒక్కరికైనా అవకాశం కల్పించాల్సి ఉంది. నిజామాబాద్ నుంచి గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఇప్పటికీ మంత్రి పదవులు లేవు. అలాగే కొన్ని సామాజికవర్గాలకూ ఇంకా అవకాశం లభించలేదు. వీరంతా వివిధ పద్దతుల్లో తమ తమ అవకాశాలు మెరుగుపర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆశావహులు పెరిగిపోవడంతో, రేపు పదవుల ప్రకటన తర్వాత అసంతృప్తి పెరుగుతుంది. దీంతో పార్టీకి సమస్యలు వస్తాయి. అందుకే పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పదువులు ఆశిస్తూ సమావేశాలు అవుతున్న వారితో మాట్లాడుతున్నారు. వారి డిమాండ్లను పరిశీలిస్తామని హామీలు ఇస్తున్నారు.

# తెలంగాణలో కవిత కొత్త పార్టీ.?

తెలంగాణలో కొత్త పార్టీకి అవకాశం ఉందా.? కవిత కొత్త పార్టీ పెడితే ఏ పార్టీ నష్టపోతుంది.? అన్న అంశాలు చూద్దాం.

### కొత్త పార్టీ పెట్టే శక్తి యుక్తులు కవితకు ఉన్నాయా ?

తెలంగాణలో కేసీఆర్ కుమార్తెగా ప్రజలకు పరిచయం అయిన కవిత ఆ తర్వాత కాలంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. అటు ఉద్యమంలో, ఇటు రాజకీయాల్లో తనకంటూ ఓ స్థానం ఏర్పాటు చేసుకున్నారు.

#### కవిత ప్లస్ పాయింట్స్ ఏంటంటే.?

**కేసీఆర్ కూతురు**

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కూతురుగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. అదే రీతిలో పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆర్, హరీశ్ రావుకు ఎలాంటి ఫాలోయింగ్ ఉందో అలాంటి ఫాలోయింగ్ ను కవిత సంపాదించుకున్నారు. కొత్తగా తనను తాను తెలంగాణ ప్రజలకు పరిచయం చేసుకోనక్కరలేని మంచి అవకాశం కవితకు ఉంది.

### కవిత ఉద్యమ ప్రస్థానం

ఇది ఓ పార్టీ పెట్టడానికి మంచి బలాన్ని ఇచ్చే అంశంగా చెప్పవచ్చు. తెలంగాణ ఉద్యమంలో కవిత పాత్రకు మంచి గుర్తింపు ఉంది. తెలంగాణ జాగృతి వంటి సంస్థను స్థాపించి, ఆ సంస్థతో తెలంగాణ భాష, సంస్కృతి, పండుగల పట్ల ప్రజల్లో ఓ చైతన్యాన్ని తీసుకురావడంలో సఫలీకృతం అయ్యారు. ఈ సంస్థ ద్వారా తెలంగాణ ప్రజలో ఓ సంబంధాన్ని ఏర్పరుచుకోగలిగారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు ఈ సెంటిమెంట్ ఏదో రూపంలో ఉపయోగపడుతుంది. కవిత కొత్త పార్టీ పెడితే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తీరు, ఉద్యమ కేసుల్లో ఉండటం వంటి అంశాలు ప్రజలను దగ్గర చేసేందుకు ఉపయోగపడతాయి. పార్టీ ప్రారంభానికి ఇది ఓ ఉత్ప్రేరకంగా ఉపయోగపడే అవకాశం ఉంది.

### తెలంగాణ జాగృతి సంస్థ

కవిత ఇప్పటికే అధ్యక్షురాలిగా ఉన్న తెలంగాణ జాగృతి సంస్థ కొత్త పార్టీ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలోని గ్రామ స్థాయి వరకు తెలంగాణ జాగృతి సంస్థను కవిత విస్తరింప జేశారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ అంతటా ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లోను, విదేశాల్లోను జాగృతి శాఖలు ఉన్నాయి. కొత్త పార్టీ పెట్టేందుకు ఈ బేస్ కవితకు బాగా లాభిస్తుంది. కొత్తగా పార్టీ ఏర్పాటు చేసే లాంఛింగ్ సమస్యలు ఏవీ కవితకు వచ్చే అవకాశం లేదు. ఇలా తెలంగాణ జాగృతి సంస్థ కొత్త పార్టీ ఏర్పాటుకు లాంఛింగ్ పాడ్ లా ఉపయోగపడుతుంది.

### ప్రజాకర్షణ ఉన్న మహిళా నేత కవిత

తెలంగాణలో ప్రజాకర్షణ గల మహిళా రాజకీయ నాయకుల కొరత ఉంది. మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకునే శక్తి ఉన్న మహిళా నేతలు తెలంగాణలో లేరనే చెప్పాలి. ఈ లోటును కవిత పూడ్చే అవకాశం ఉంది. మహిళలను ఆకట్టుకునే నాయకురాలిగా ఎదిగే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ జాగృతి సంస్థ, మహిళా రిజర్వేషన్లపై చేసిన కార్యక్రమాలు, కవితకు ఉన్న రాజకీయ అనుభవం కొత్త పార్టీ పెట్టేందుకు కలిసి రావచ్చు. ఉద్యమ నాయకురాలిగా, పార్లమెంట్ సభ్యురాలిగా, శాసనమండలి సభ్యురాలిగా ఉన్న అనుభవం పార్టీ నడపడంలో కొంత బలాన్ని ఇస్తుంది. అంతే కాకుండా కేసీఆర్ కూతరు కావడంతో తన తండ్రి పార్టీని నడిపిన తీరు, సంక్షోభ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు వాటి వల్ల వచ్చిన విజయాలు, ఓటములు దగ్గర నుంచి చూసిన అనుభవం కూడా కలిసి వస్తుంది.

### ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల పట్ల విముఖత ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఓ కొత్త ప్రత్యామ్నాయాన్ని చూస్తుంటారు. అలాంటి సందర్భంలో కవిత పెట్టే పార్టీకి ఈ రాజకీయ పరిస్థితులు కొంత మేర కలిసి రావచ్చు. అలాంటి నేతలు కొత్త పార్టీలోకి వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి చేరికలు కొత్త పార్టీలో జోష్ నింపుతుందనడంలో సందేహం లేదు.

### కొత్త పార్టీ పెట్టేందుకు ప్రతికూల అంశాలు ఏంటంటే

#### కుటుంబ రాజకీయాలనే స్టాంప్

తెలంగాణలో ఇప్పటికే కేసీఆర్ కుటుంబపై ఉన్న ప్రధాన ఆరోపణ కుటుంబ రాజకీయాలు అనే ముద్ర. బీఆర్ఎస్ నుంచి వీడి కొత్త పార్టీ పెట్టినా కవితకు ఆ ముద్ర తప్పదు. అటు విపక్షాలు, ప్రజల నుంచి వచ్చే రాజకీయ విమర్శలు కొత్త పార్టీ పెట్టే విషయంలో ప్రతికూలం కావచ్చు.

### లిక్కర్ స్కాం ఆరోపణలు

లిక్కర్ స్కాంలో ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలతో కవిత జైలుకు వెళ్లి రావడం ప్రధాన ప్రతికూలాంశంగా మారవచ్చు. అయితే కేసు నుంచి కవిత బయటపడే వరకు విపక్షాలు కవితను రాజకీయంగా వెనక్కు నెట్టే అస్త్రంగా లిక్కర్ స్కాం కేసును ఉపయోగిస్తాయనడంలో సందేహం లేదు. కొత్త పార్టీ పెట్టే వ్యక్తి రాజకీయ జీవితం మచ్చ లేనిదిగా ఉంటేనే పార్టీ నడపటం కష్టమైన ప్రస్తుత రాజకీయాల్లో లిక్కర్ స్కాంలో ఆరోపణలతో పార్టీని పెట్టి దాన్ని నడపడం కవితకు కత్తిమీద సామే అని చెప్పాలి.

### తెలంగాణ రాజకీయ వాతావరణం

ప్రస్తుత పరిస్థితుల్లో కవిత కొత్త పార్టీ పెట్టేందుకు తెలంగాణలో రాజకీయ వాతావరణం అనుకూలంగా లేదనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలో ఉండటం, బీజేపీ క్రమ క్రమంగా తన బలాన్ని పెంచుకుంటూ ఉన్న తరుణం ఇది.

బీఆర్ఎస్ పార్టీ కూడా భారీ బహిరంగ సభను వరంగల్ లో నిర్వహించి ప్రజాకర్షణ శక్తి ఏ మాత్రం తమ చీఫ్ కేసీఆర్‌కు తగ్గలేదని నిరూపించుకుంది. ఈ ఉత్సాహంతో ముందుకు సాగుతుంది ఇలాంటి రాజకీయ వాతావరణంలో కవిత కొత్త పార్టీ పెడితే ప్రజల నుంచి అనుకున్న రీతిలో మద్ధత్తు వస్తుందని ధీమాగా చెప్పలేని పరిస్థితి నెలకొంది.

### బీఆర్ఎస్ కు దెబ్బ

కవిత కొత్త పార్టీ పెడితే బీఆర్ఎస్‌కు నష్టం కలిగించడమే ప్రధాన లక్ష్యం అవుతుంది. ఆ పార్టీ ఓటర్లలోనే ఎక్కువ చీలిక వస్తుందన్నది నిజం. ఆ పార్టీలోని అసంతృప్త నేతలు, కార్యకర్తలు, ఓటర్లు కొద్ది మంది కవిత వైపు తిరగవచ్చు. కాని ఇది బీఆర్ఎస్‌కు, అటు కవితకు లాభం చేకూర్చేది కాకుండా కాంగ్రెస్, బీజేపీలకు లాభించే అవకాశం ఉంది.

### పార్టీ ఏర్పాటుకు సూటైన లక్ష్యం

ఏ పార్టీ స్థాపించినా దానికో లక్ష్యం ఉంటుంది. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాల వంటి పార్టీలు ఓ బలమైన కారణాలతో పురుడు పోసుకున్నవి. పక్క రాష్ట్రంలో తీసుకున్నాటీడీపీ , వైసీపీ ఆవిర్భావం వెనుక బలమైన ప్రజా లక్ష్యాలు ఉన్నాయి. అయితే కవిత పెట్టే కొత్త పార్టీ తనకు అన్యాయం జరిగిందని చెబితే ప్రజలు ఆమోదం తెలిపే స్థితిలో లేరు. ఓ బలమైన ప్రజల ఆకాంక్షలను లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలాంటి సెంటిమెంట్ ఉంటే తప్ప కొత్త పార్టీ నిలదొక్కుకునే పరిస్థితి ఉండదు.

### నిధుల సమస్య

కొత్త రాజకీయ పార్టీ స్థాపన అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. నిధులు భారీగా అవసరం. కేసీఆర్ కుమార్తెగానో లేదా జాగృతి అధ్యక్షురాలిగానో నిధుల సేకరణ అంత సులువుగా సాధ్యమయ్యే పని కాదు. కొత్త నాయకులను, కార్యకర్తలను తన వైపు తిప్పుకోవడం కూడా అంత ఈజీగా జరిగే పని కాదు. అయితే అసంతృప్తితో ఉన్న కవిత కొత్త పార్టీ పెడుతారా లేకుంటే టీ కప్పులో తుపాను లా బీఆర్ఎస్ లో ఈ సంక్షోభం ముగియనుందా.? అన్నది వేచి చూడాల్సిందే. అయితే కొత్త పార్టీ స్థాపనకుపై అంశాలు ప్రభావితం చూపే అవకాశం మాత్రం ఉన్నాయి. కవిత కొత్త పార్టీ పెట్టడం అనేది మాత్రం సాహసోపేతమైన చర్యగా చూడాల్సిందే.

బీఆర్ఎస్‌లో డైనమిక్‌గానే కవిత వ్యవహార శైలి ఉంటుందని గులాబీ నేతలు చెబుతుంటారు. కేసీఆర్‌కు కవిత లేఖ రాయడం, ఆ లేఖ బహిర్గతం కాగానే సైలెంట్‌గా ఉండకుండా తన లేఖను బయపెట్టింది కేసీఆర్ చుట్టు ఉన్న దయ్యాలే అని, కోవర్టులే అని మీడియా ముందుకు వచ్చి ధైర్యంగా మాట్లాడటం ఇవన్నీ కవిత ఓ కచ్చిత నిర్ణయానికి వచ్చి చేస్తున్న చర్యలుగానే చూడాల్సి వస్తుంది. పార్టీలో తన స్థానం ఏంటో తెలుసుకునేందుకు ఈ రీతిలో కవిత స్పందన ఉందన్నది బీఆర్ఎస్ కీలక నేతల మాట. ఇనాళ్లు పార్టీలో ఉండి పని చేసిన తన లాంటి నేతను పక్కన పెడితే చూస్తూ తాను ఊర్కునే రకం కాదన్న హెచ్చరిక గత రెండు మూడు రోజుల పరిణామాలు చెబుతున్నాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట. అయితే కేసీఆర్ లాంటి లెంజదరీ నాయకుడ్ని, కేటీఆర్, హరీశ్ రావు లాంటి రాజకీయ చతురత ఉన్న నేతలను కాదని కవిత తన రాజీకీయ భవిష్యత్తు కోసం పార్టీ పెట్టి వారికి ఎదురెళ్లుతుందా.? అంత సాహసం చేస్తుందా.? అన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో ఉంది.

## తెలుగు ప్రజల భవిష్యత్ కోసం

# 6 శాసనాలు

ప్రతిపాదించారు. కడప మహానాడు వేదికపై తొలిరోజు నారా లోకేష్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగుజాతి ఆత్మగౌరవం. అన్నదాతలకు అండగా నిలిచేందుకు, కార్మికుల కష్టాలు తీర్చేందుకు, పేదవాళ్లకు కనీస అవసరాలైన కడుపు నిండా భోజనం, కట్టుకోవడానికి బట్టలు, ఉండేందుకు పక్కా ఇల్లు ఇవ్వాలన్న ధ్యేయంతో ఎన్టీఆర్ ఈ పార్టీ పెట్టారని లోకేష్ పేర్కొన్నారు.

### ఏ కష్టమొచ్చినా మొదటి స్పందించేది మనమే

43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాం. మనకు అధికారం కొత్తకాదు ప్రతిపక్షమూ కొత్తకాదు. అధికారం ఉన్నా లేకపోయినా తెలుగు వారికి కష్టం వస్తే మొదట స్పందించే పార్టీ టీడీపీ అని లోకేష్ పేర్కొన్నారు. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదించారు. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీ శక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీ ఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా 6. కార్యకర్తలే అధినేత.

### ఆరు శాసనాలతో భవిష్యత్ ప్రణాళికలు

#### 1) తెలుగుజాతి విశ్వఖ్యాతి

దేశంలో తెలుగుదేశం వల్లే తెలుగువారికి ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉంది. ఒకనాడు అన్న ఎన్టీఆర్ ను బర్త్ రఫ్ చేస్తే ఢిల్లీ మెడలు వంచి మళ్లీ ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అదీ తెలుగుజాతి పౌరుషం. తెలుగువారిని ప్రపంచ పటంలో పెట్టింది చంద్రబాబు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా తెలుగువారు ప్రపంచంలో నెం. 1 స్థానంలో ఉండాలి. అన్నిరంగాల్లో తెలుగువారే ముందుండాలి. దీనినే అజెండాగా పెట్టుకొని మనం పనిచేయాలి.

### 2) యువగళం

తెలుగుదేశంలో యువతకు పెద్దపీట వేయబోతున్నాం. సీనియర్లు, జూనియర్లను గౌరవిస్తాం, పనిచేసేవారిని ప్రోత్సహిస్తాం. గత ప్రభుత్వం హెచ్ ఎస్ బిసి, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను తరిమేసింది. మన ప్రభుత్వంలో టిసిఎస్, ఎల్ జి ఎలక్ట్రానిక్స్, ఎన్ టిపిసి, బిపిసిఎల్, రిలయన్స్ సిబిజి, ఆర్సెలార్ మిట్టల్ వంటి బడా కంపెనీలను తీసుకువచ్చాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 పోస్టులో జూన్ మాసంలో భర్తీచేస్తున్నాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం.

### 3) స్త్రీ శక్తి

అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది మన చంద్రన్న. గత ప్రభుత్వంలో శాసనసభ సాక్షిగా మహిళలను అవమానించారు. సొంత తల్లిని, చెల్లిని మెడపట్టి రోడ్డుపైకి గెంటేశారు. ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్, మహిళలకు విశ్వవిద్యాలయాలు, దీపం పథకం ప్రవేశపెట్టింది తెలుగుదేశం. రానున్నరోజుల్లో మహిళలను మరింత బలోపతం చేసేందుకు స్త్రీ శక్తిద్వారా మనం కృషిచేయాలి. పార్టీ పదవుల దగ్గర్నుంచి అన్నిరంగాల్లో మహిళలకు సమాన బాధ్యత, భద్రత కల్పించాలి. ఈరోజు నేను కొన్ని విషయాలు మీకు చెప్పాలని అనుకుంటున్నాను. చట్టాలు, శిక్షల వల్ల సమాజంలో మార్పురాదు. మనం ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మహిళా మంత్రి నాకు చీర, గాజులు పంపిస్తా అన్నారు. అవి పంపిస్తే నా అక్కచెల్లెమ్మలకు కానుకగా ఇచ్చి కాళు మొక్కుతానని చెప్పాను.

### 4) పేదల సేవలో - సోషల్ రీఇంజనీరింగ్

పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్. చాలీచాలని పెన్షన్ 5రెట్లు పెంచి 200 నుంచి 1000 రూపాయలు చేసింది, వెయ్యి నుంచి 2వేలు చేసింది మన చంద్రబాబు. ఇప్పుడు దేశంలోనే ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా 4వేల రూపాయల పెన్షన్ మన చంద్రన్న అందిస్తున్నారు. డ్వాక్రా, దీపం, అన్న క్యాంటీన్ ఇచ్చింది మన చంద్రన్న. భారతదేశంలో ఏ నాయకుడు సాహసం చేయలేదు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ - 6 హామీని అమలుచేసే దిశగా ముందుకు సాగుతున్నాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచాం. మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. మెగా డిఎస్సీ ప్రకటించాం. వచ్చేనెలలో తల్లికి వందనం ఇస్తున్నాం. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేస్తాం. ఇప్పుడు పి-4 కాన్సెప్ట్ తో పేదరికం నుంచి కుటుంబాలను బయటకు తీసుకురావడానికి చేయూతనందిస్తున్నారు మన చంద్రన్న. టిడిపి ఆవిర్భావం తర్వాత బడుగు, బలహీనవర్గాలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది. పార్టీకి పునాదిగా ఉన్న బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33శాతం రిజర్వేషన్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. అందరి ఆమోదంతో ఎస్సీ వర్గీకరణ చేసింది తెలుగుదేశం పార్టీ. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

### 5) అన్నదాతకు అండగా

రైతు లేకపోతే సమాజమే లేదు. ఈ సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన పార్టీ తెలుగుదేశం. అన్న ఎన్టీఆర్ దగ్గర్నుంచి చంద్రబాబు వరకు రైతుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషిచేశాం. డ్రిప్ ఇరిగేషన్ దగ్గరనుంచి నీటిపారుదల ప్రాజెక్టులు, సబ్సిడీలు ఇవ్వడమేగాక ఉద్యాన పంటలను ప్రోత్సహించింది తెలుగుదేశం. ఈరోజు ఆక్వా, పామాయిల్, కోకోలో నెం.1, మామిడి, జీడిపంటల్లో నెం.2 స్థానాల్లో ఉన్నాం. దీనికి కారణం తెలుగుదేశం. అన్నదాతకు తెలుగుదేశం ఎప్పుడూ అండగా ఉంటుంది. పొగాకు, కోకో, మిర్చి ధరలు పడిపోతే మద్దతు ధర ఇచ్చి ఆదుకుంది మన నాయకుడు చంద్రబాబు. బంగారం లాంటి భూములు మన రాష్ట్రంలో ఉన్నాయి. చేయూతనందిస్తే మన రైతులు బంగారం పండిస్తారు. అందుకే అన్నదాతకు అండగా అనే విధానాన్ని అమలుచేయాలి.

### 6) కార్యకర్తే అధినేత

ఒక అంజిరెడ్డి తాత, ఒక మంజుల, ఒక తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. ఆనాడు పుంగనూరు నియోజకవర్గంలో అంజిరెడ్డి తాత తొడగొట్టి మీసాలు మెలేసి నామినేషన్ వేసి చూపించారు. ప్రత్యర్థుల దాడిలో రక్తం కారుతున్న భయపడకుండా బూత్ లో నిలబడింది మన అక్క మంజుల. తోట చంద్రయ్య గురించి ఎంత చెప్పినా తక్కువ. నడివీధిలో కత్తి గొంతుపై పెట్టి ఒక్కసారి వారి నాయకుడికి జై చెప్పమంటే జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని ప్రాణాలు కోల్పోయాడు చంద్రయ్య. ఎపిలో ఎప్పుడూ లేనివిధంగా చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చాం. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే మన బలం, బలగం. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటిమంది కుటుంబసభ్యులు మనకి ఉన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. కార్యకర్త చెమట వల్లే ఈనాడు మేం ఇక్కడ కూర్చున్నాం. ఆనాడు మీరు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజల్లోకి తీసుకెళ్లారు.

కార్యకర్తలకు 5లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ. కార్యకర్తకు కష్టమొస్తే మొదట స్పందించేది తెలుగుదేశం పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు అండగా నిలబడింది తెలుగుదేశం.

అనంతపురంలో ఫ్యాక్షన్ లో చనిపోయిన కార్యకర్తల కుటుంబసభ్యులు అటువైపు వెళ్లకూడదని చంద్రబాబుగారు ఎన్టీఆర్ మోడల్ స్కూలు ఏర్పాటుచేశారు. వారికి తండ్రిగా నిలబడటం నా బాధ్యత అని చెప్పారు. యువగళం పాదయాత్రలో వారి కష్టాలు నేరుగా చూశాను. చంద్రబాబు సాయాన్ని ఆ పిల్లలు ఇప్పటికీ మర్చిపోవడం లేదు. అలాంటి కార్యకర్తలను ఆదుకోవడానికి, వారు సొంత కాళ్లపై నిలబడేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

# ఉగ్రవాదం పాక్ యుద్ధ వ్యూహం

సెల్యూట్ చేసినట్లు తెలిపారు. అందువల్ల పాక్ భూభాగం నుంచి జరుగుతున్న ఉగ్రవాదుల దాడులు పక్కా పథకం ప్రకారం వ్యూహాత్మకంగా చేస్తున్న యుద్ధమని ప్రధాని మోదీ ఆరోపించారు."ఉగ్రవాదాన్ని ఇప్పటివరకు పరోక్షయుద్ధం అనేవారం. మే 6 తర్వాత నాటి దృశ్యాలు చూసిన తర్వాత దీన్ని పరోక్షయుద్ధం కాదని అర్థమైంది. అందుకు కారణం ఉంది. ఉగ్రవాదుల 9 స్థావరాలను గుర్తించి కేవలం 22 నిమిషాల్లో ధ్వంసం చేయటం జరిగింది. ఈ సారి కెమెరాలు కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఎందుకంటే మనవారే ఎవరైన సాక్ష్యం అడిగితే ఇవ్వటానికి. ఇప్పుడు మనం సాక్ష్యాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా అక్కడివారే ఇస్తున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.2014లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత దేశం 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదని, కానీ ఇప్పుడు మన దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా మారిందని ప్రధాని తెలిపారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందని, ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న వత్తిడి ఇప్పుడు దేశంపై ఉందని గుర్తు చేశారు.పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోదీ తెలిపారు. 1947లో జరిగిన దేశ విభజన గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ "1947లో భారత్ను మూడు ముక్కలుగా చేశారు. అదే రోజు రాత్రి కశ్మీర్పై మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. ఉగ్రవాదుల సాయంతోనే కశ్మీర్లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ స్వాధీనం చేసుకుంది. సర్దార్ పటేల్ సలహాలను అంగీకరించి, ఆ రోజే ఉగ్రవాదలను చంపిఉంటే భారత్లో గత 75 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలు ఉండేవి కాదు" అని చెప్పారు.శరీర ఆరోగ్యం ఎంత బాగున్నా ఒక ముళ్లు గుచ్చుకుంటే చాలు ఎప్పుడూ నొప్పి కలుగుతూనే ఉంటుందని పేర్కొంటూ తాము ఆ ముళ్లను తొలగించాలని నిర్ణయించుకున్నామని ప్రధాని మోదీ తెలిపారు. అంతకుముందు ప్రధాని నరేంద్రమోదీ గాంధీనగర్‌లో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావటంతో ప్రధానిని అభినందించేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. రాజ్‌భవన్ నుంచి ప్రారంభమైన రోడ్‌షో మహాత్మామందిర్ వరకు సాగింది. రోడ్డు పొడవునా వేలాదిగా బారులుతీరున ప్రజలు త్రివర్ణ పతకాలతో ప్రధానికి స్వాగతం పలికారు. రెండ్రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో చేపట్టిన రోడ్‌షో నాల్గోది. వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లో ప్రధాని రోడ్‌షో నిర్వహించారు. గతనెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ తర్వాత తొలిసారి సొంతరాష్ట్రానికి వెళ్లిన ప్రధాని మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

నగరవాసుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం పలు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మిస్తోంది. ఈ క్రమంలో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ లోని ఐటీ కారిడార్ లో నిత్యం ట్రాఫిక్ రద్దీతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ కారణంగా సమయానికి కార్యాలయాలకు చేరుకోవడంలో ఐటీ ఎంప్లాయిస్ కు ఆలస్యం అవుతోంది. ఈ క్రమంలో ఐటీ కారిడార్ లో ట్రాఫిక్ కష్టాలు త్వరలో తీరనున్నాయి. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వంతెన ప్రారంభానికి రంగం సిద్ధమైంది. జూన్ మొదటి వారంలో ఫ్లైఓవర్ ప్రారంభం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. ఐటీ కారిడార్ ఉద్యోగులకు గుడ్ న్యూస్. జూన్ మొదటి వారంలో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ మధ్య ఉన్న ఫ్లై ఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు వంతెన ప్రారంభానికి ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇది మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ అని స్పష్టం చేశారు. ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి వద్ద ట్రాఫిక్ రద్దీ పూర్తిగా తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ ను తగ్గించడం కోసం ఇటీవల అంబర్ పేట ఫ్లైఓవర్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను మే 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. మొత్తం 1.7 కిలోమీటర్ల పొడవు ఉంది. నాలుగు లేన్లతో కలిసి ఉంది అంబర్ పేట ఫ్లైఓవర్. ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.335 కోట్లు ఖర్చయినట్లు సమాచారం. అంతకుముందు జనవరిలో ఆరాంఘర్ ఫ్లైఓవర్ ను ప్రారంభించింది తెలంగాణ ప్రభుత్వం. సీఎం రేవంత్ దీన్ని ప్రారంభించారు. రూ. 799కోట్లతో ఈ ఫ్లైఓవర్ ను జీహెచ్ఎంసీ నిర్మించింది. ఆరాంఘర్ చౌరస్తా నుంచి నెహ్రూ జూ పార్క్ వరకు మొత్తం 6 లేన్లు, 4.8 కిలోమీటర్లు, 23 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ ను నిర్మించారు.

# కేసీఆర్ రాజకీయం అనూహ్యం

కేసీఆర్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరవ్వాలని నిర్ణయించుకున్నారు.ఐదో తేదీన రావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. హరీష్ రావుతో పాటు ఈటల రాజేందర్ కూడా నోటీసులు జారీ చేసింది. తాను హాజరవుతానని ఈటల రాజేందర్ ప్రకటించారు. కేసీఆర్ హాజరవుతున్నందున హరీష్ రావు కూడా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. కేసీఆర్ పదేళ్లు సీఎంగా చేశారు. ఆయన కమిషన్ ముందు హాజరవడం వల్ల ఆయన ఇమేజ్ కు సమస్య వస్తుందని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తూ వచ్చాయి. ఆ నోటీసులు దూది పింజతో సమానం అని కేటీఆర్ కూడా చెప్పారు. ఈ మాటల్ని బట్టి కేసీఆర్ విచారణకు హాజరుకారని కావాలంటే ప్రశ్నలు పంపిస్తే సమాధానాలివ్వడమో లేకపోతే కోర్టుకు వెళ్లడమో చేస్తారని అనుకున్నారు. కానీ న్యాయనిపుణులతో సంప్రందించిన తర్వాత హాజరవ్వాలని నిర్ణయం తీసుకున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాళేశ్వరంకు పని చేసిన పలువురు అధికారులు తాము కేసీఆర్ చెప్పిందే చేశామని వాంగ్మూలం ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్ నిర్మాణం, డిజైన్, నిర్వహణ, పే అండ్ ఎకౌంట్స్, క్వాలిటీ కంట్రోల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నీటిపారుదల, నిర్మాణ సంస్థల ప్రతినిధుల్ని ప్రశ్నించింది. ఇటీవల కేసీఆర్, హరీష్, ఈటల రాజేందర్ ముగ్గర్ని ప్రశ్నించకుండానే నివేదిక సమర్పించాలని జస్టిస్ పీసీ ఘోష్ అనుకున్నట్లుగా ప్రచారం జరిగింది. సీఎంగా ఉన్న కేసీఆర్ కొంత కాలం ఇరిగేషన్ శాఖను కూడా చూసుకున్నారు. తర్వాత కొంతకాలం ఇరిగేషన్, ఆర్థిక మంత్రిగా ఉన్న హరీశ్రావు, కొంతకాలం ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ పని చేశారు. ఈటల రాజేందర్ అనంతరం పరిణామాలతో బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరారు. అయితే రెండు నెలల పాటు జస్టిస్ ఘోష్ కమిషన్ వ్యవధిని పొడిగించిన తర్వాత నోటీసులు జారీ అయ్యాయి. ఈ ముగ్గుర్ని ప్రశ్నించిన తర్వాత నివేదిక సమర్పించే అవకాశం ఉంది. కేసీఆర్ నిర్ణయంతో రాజకీయం అనూహ్యంగా మారిపోనుంది. కాంగ్రెస్ విమర్శలకు అవకాశం లేకుండా పోతుంది. రాజకీ.య కక్ష సాధింపు కోసమే ఈ విచారణ అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. తమ తప్పేం జరగలేదని కమిషన్ ద్వారానే నిరూపిస్తామని అంటున్నారు.

# హైదరాబాద్‌లో కొత్తగా 50 రేషన్ షాపులు

నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతున్నారు. హైదరాబాద్‌లో కొత్తగా 50 రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.త్వరలోనే హైదరాబాద్‌లో కొత్త కార్డులు ఇవ్వనున్న నేపథ్యంలో ఆయా సర్కిళ్ల పరిధిలో ఎన్ని రేషన్ షాపులున్నాయి ఇప్పుడు కొత్తగా ఎన్ని షాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది అనే విషయంపై అధికారులు లెక్కలు తీశారు. అంతేకాక గతంలో పలు కారణాతో నగరవ్యాప్తంగా దాదాపు 30 రేషన్ షాపులను తొలగించారు. ఈ క్రమంలో రద్దు చేసిన 30 షాపులతో పాటుగా మరో 50 కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించుకున్నారు.

## మరో లక్షన్నర మందికి కార్డులు..

ప్రస్తుతం గ్రేటర్‌లోని తొమ్మిది సర్కిళ్ల పరిధిలో రద్దు చేసిన 30 షాపులను తీసి వేస్తే మొత్తం 624 రేషన్ షాపులు ప్రజలకు సేవలందిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 6,39,451 రేషన్ కార్డులున్నాయి. తాజాగా కొత్త కార్డుల కోసం దాదాపు మరో 4 లక్షల మంది వరకూ దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో రెండు సార్లు దరఖాస్తు చేసుకున్న వారిని తీసేస్తే సుమారు లక్షన్నర వరకు అర్హులు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అర్హులకు కార్డులు జారీ చేసిన తర్వాత ఒక్కో షాపుకు కార్డుల సంఖ్య పెంచాల్సి ఉంటుందని తెలుస్తోంది. అలా కాకుండా ఇప్పుడున్న విధానంలోనే కార్డుల సంఖ్యను కేటాయించి కొత్త షాపులను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులు భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిలో భాగంగానే ఖాళీగా ఉన్న 30 రేషన్ షాపులతో పాటుగా మరో 50 కొత్త షాపులను ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు.

## వారికే కేటాయించే అవకాశం

ప్రస్తుతం తెలంగాణ సర్కార్ రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది. దీంతో రేషన్ షాపులకు వెళ్లేవారి సంఖ్య బాగా పెరిగింది. అలానే రానున్న కాలంలో రేషన్ షాపుల ద్వారా మరికొన్ని ముఖ్యమైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోంది. ఇదే జరిగితే రేషన్ షాపులకు మరింత మంది క్యూ కడతారు.

ఈనేపథ్యంలో రేషన్ షాపుల్లో అక్రమాలు జరగకుండా ఉండాలంటే పరిమిత సంఖ్యలోనే కార్డులుండాలని అధికారులు భావిస్తున్నారు. అలాగే, రేషన్ పోర్టబులిటీ సదుపాయం కూడా ఉండడంతో కొన్ని ప్రాంతాల్లో రేషన్ షాపులపై ఒత్తిడి పెరిగిందంటున్నారు అధికారులు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కొత్త షాపులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అంతేకాక కొత్త షాపుల నిర్వహణ బాధ్యతలను నిరుద్యోగ యువతీ యవకులు, స్వయం సంఘాల మహిళలకు ఉపాధి కల్పించేలా కేటాయించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

## కార్యకర్తలే మా అధినేతలు,

# వారే మా ప్రాణం

జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం, పహల్గాం దుర్ఘటన మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సైనికులకు, అలాగే పార్టీలో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. గతంలో రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిలో నిర్వహించేవాళ్లం. ఇప్పుడు దేవుడి గడప కడప గడ్డమీద తొలిసారి జరుపుకుంటున్నాం. ఈ మహానాడు ఏపీ దశ దిశను మార్చేలా ఉండి, చరిత్ర సృష్టించబోతున్నాం. ఇప్పటివరకూ 34 మహానాడులు జరుపుకున్నాం. 2 మహానాడులు డిజిటల్ గా జరిగాయన్నారు.

### కార్యకర్తల పోరాటమే అద్భుత విజయానికి కారణం

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన అసాధారణ విజయం కార్యకర్తల పోరాట పటిమ, త్యాగాల వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్ల వాటాతో చరిత్ర సృష్టించామంటే దానికి పసుపు సైనికులే కారణమని కొనియాడారు. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం కూడా ఈ భారీ విజయానికి దోహదపడిందని తెలిపారు. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తల వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని, ఈ విషయాన్ని ప్రతి నాయకుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. "43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను మనం ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందన్న వారి పనే అయిపోయింది కానీ, టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది," అని చంద్రబాబు ఉద్వేగంగా అన్నారు.గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధించారని, అయినా ఎవరూ జెండా దించలేదని గుర్తుచేశారు. "మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలారు. అలాంటి ఎందరో కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను," అని చంద్రబాబు తెలిపారు.

### పాలనలో టీడీపీనే ట్రెండ్ సెట్టర్

సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలనలో తెలుగుదేశం పార్టీయే ట్రెండ్ సెట్టర్ అని చంద్రబాబు అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి మహిళలకు ఆస్తిహక్కు వరకు, రూ.2కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకు, రూ.30 పింఛన్ నుంచి నేటి రూ.4000 పింఛన్ వరకు అనేక కార్యక్రమాలకు టీడీపీనే శ్రీకారం చుట్టిందని వివరించారు. దీపం పథకం, డ్వాక్రా సంఘాల సాధికారత, ఐటీ ఉద్యోగాల కల్పన, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం వంటివి టీడీపీ ఘనతలేనని పేర్కొన్నారు. "ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు, ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు, పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి ఒక ప్రాంతీయ పార్టీగా రికార్డు సృష్టించామని గుర్తుచేశారు.

### అవినీతిపై రాజీలేని పోరాటం, భవిష్యత్ ప్రణాళికలు

తాను నిత్య విద్యార్థినని, ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు సేవ చేస్తానని చంద్రబాబు తెలిపారు. అవినీతిపై టీడీపీ మొదటి నుంచీ రాజీలేని పోరాటం చేసిందని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు ఇది కొనసాగిందని అన్నారు. ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై తాము చేసిన ఉద్యమం ఫలితాలు నేడు కనిపిస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణకు ఆదేశాలిచ్చామని, దోచుకున్న సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు.

భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తామని, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. "ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్‌లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను" అని ప్రకటించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన, ప్రతి ఒక్కరి ఆదాయం రూ.55 లక్షలకు పెంచడం, జీరో పావర్టీ సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

### సంక్షేమ పథకాలు, పెట్టుబడులు

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు తెలిపారు. 64 లక్షల మందికి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, దీపం పథకం ద్వారా కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో తల్లికి వందనం అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, 11 నెలల్లో 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపి రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు, 4 లక్షల 57 వేల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. పెద్ద నోట్లు రద్దు చేస్తేనే దేశంలో అవినీతి పోతుందని, తాను ఈ మేరకు ప్రధానికి నివేదిక ఇచ్చానని గుర్తుచేశారు.

### సీమ అభివృద్ధి, పార్టీ బలోపేతం

రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చింది టీడీపీయేనని, తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు పూర్తిచేశామని చంద్రబాబు అన్నారు. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులను పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పార్టీలో కింది స్థాయి నుంచి నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలని, దానికి ఈ మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను, తెలుగుజాతిని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపే వరకు నిరంతరం పనిచేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

## సినిమా థియేటర్లలో ధరలన్నీ

# అందుబాటులో ఉండాలి

వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రందించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆ విధానాన్ని అమలు చేయాలని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనల నేపథ్యంలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తన శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను పవన్ కళ్యాణ్‌కు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు, సినిమా హాళ్ల నిర్వహణ సహా సినిమాలకు సంబంధించి ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణను పకడ్బందీగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు కూడా టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ఏపీ ప్రభుత్వానికి అర్జీ ఇవ్వాలని, ఆ విధంగానే సంప్రదింపులు చేయాలని స్పష్టం చేశారు. ఇందులో తనమన బేధాలకు తావులేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.సినిమా టికెట్ ధరల కంటే సినిమా థియేటర్లలో పాప్ కార్న్, కూల్ డ్రింక్స్, మంచి నీళ్ల సీసాల ధరలు ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని పవన్ కళ్యాణ్ చర్చించారు.

ఈ నేపథ్యంలో థియేటర్లలో తినుబండారాల ధరలు, విక్రయాలు, నాణ్యతా ప్రమాణాలపై అధికారులు పర్యవేక్షణ జరిపి నియంత్రణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అలాగే మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఆహార పదార్థాలు, కూల్ డ్రింక్స్ వ్యాపారంలో గుత్తాధిపత్యం సాగుతోందనే విషయంపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కి సూచించారు.ప్రేక్షకులు కుటుంబాలతో సినిమా హాళ్లకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని అభిప్రాయపడ్డారు. ఇలాంటి వాటి ధరలు తగ్గితే థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య కూడా పెరుగుతుందన్న పవన్ కళ్యాణ్ తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలని థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ పాటించేలా స్థానిక సంస్థలు చూసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.సినిమా హాళ్ల బంద్ ప్రకటన వెనుక ఉన్న కారణాలు, కొందరు వ్యక్తుల ప్రమేయం, ఇద్దరు నిర్మాతలు తమకు సంబంధం లేదని ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లా నుంచే బంద్ ప్రకటన రావడం వంటి అంశాలపై చర్చించారు. బంద్ వెనుక ఒక నిర్మాత, థియేటర్లు కలిగిన రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ కోణంలో కూడా దర్యాప్తు చేయాలని పవన్ సూచించారు. "ఈ బంద్ ప్రకటన వెనుక ఎవరున్నా, వారు జనసేన పార్టీకి చెందినవారైనా సరే, కఠిన చర్యలు తీసుకోవాలి. బెదిరింపులతో వ్యాపారాలు చేసే అనారోగ్యకర వాతావరణాన్ని సహించవద్దు" అని స్పష్టం చేశారు. సినిమా వ్యాపారం సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలి, ఇతర సినీ సంఘాలకు తెలియజేయాలని ఆదేశించారు. అలాగే, ప్రభుత్వం తీసుకురానున్న సమగ్ర సినిమా అభివృద్ధి పాలసీ కోసం సినీ పరిశ్రమలోని అన్ని వర్గాల నుంచి సూచనలు స్వీకరించాలని చెప్పారు.

## ఆయుర్వేద కేంద్రంలో యోగా రిజిస్ట్రేషన్లు




**పిడుగురాళ్ల :** యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా మంగళవారం కూడా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని ఆయుర్వేద వైద్యశాల నందు వైద్యాధికారిణి డాక్టర్ కే. మేఘమాల ఆధ్వర్యంలో యోగా రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్థానికంగా ఉన్నటువంటి ఆక్స్ఫర్డ్ ప్రాంతం, మార్కెట్ యార్డ్ నందు, వాసవి కళ్యాణ మండపం నందు యోగా శిక్షణ శిబిరాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఈ యోగా శిబిరాలు ఆత్మకూరు నరసింహమూర్తి, వడ్లమూడి వెంకయ్య చౌదరి, వి. నరసింహారావు, రమేష్ కుమార్ అనే గురువుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని డాక్టర్ మేఘమాల తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా డాక్టర్ మేఘమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేఘమాల తో పాటు ఆయుర్వేద కేంద్రం సిబ్బంది దూదేకుల బాబు పాల్గొన్నారు.

## వడ్డెమాన్‌లో సీఎస్ఐ చర్చి

# 11వ వార్షికోత్సవ వేడుకలు

**- రెవరెండ్ ఇమ్మానియేల్ బాబుకు సన్మానం**

**- గురువులకు సన్మానం చేసిన సంఘ పెద్దలు**



**నందికొట్కూరు** మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలోని దక్షిణ ఇండియా సంఘం చర్చి పదకొండవ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గార్గేయపురం సి ఎస్ ఐ ఫాస్ట్రేట్ చైర్మన్ కిరణ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాపులను ద్వేషించకు.. పాపాలను ద్వేషించు .. అన్న ప్రేమ మూర్తి దైవ కుమారుడు ఏసుక్రీస్తు అంటూ ప్రసంగించారు .అనంతరం క్రైస్తవ సోదరులకు ప్రభోజనం అందజేశారు. సిఎస్ఐ సంఘ కమిటీ మెంబర్లు యాట ప్రభాకర్, సగినేల జైపాల్ వారి సతీమణులు ప్రమీలమ్మ ,నాగమ్మ, సంఘ ఉపదేశి యాకోబు , మహిళలు రవణమ్మ ,సురేఖ తదితరుల ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చి గురువు పదోన్నతి పై వెళ్లిన రెవరెండ్ ఇమ్మానియేల్ బాబు దంపతులకు పూలమాలవేసి దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు .

## జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్ స్టేషన్ల నందు

# శుభ్రత పాటించాలి

**- ఆర్టీసీ బస్సులన్నీటిని సమయ పాలనా ప్రకారం నడపాలి**

**- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి :** జిల్లాలోని అన్ని ఆర్టీసీ బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలని,ఆర్టీసీ బస్సులన్నీటిని సమయ పాలనా ప్రకారం నడపాలని సంబంధిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి. వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, తిరుపతి జిల్లా లోని అన్ని బస్సు డిపో మేనేజర్లకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు జిల్లాలోని అన్ని బస్ స్టేషన్ల నందు శుభ్రత పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని,టాయిలెట్స్ నిర్వహణ, నీటి సౌకర్యం బాగుండాలని ఆదేశించారు. ప్రయాణికులు ప్రయాణించే బస్సులు అన్ని కండిషన్ లో ఉండేటట్లు చూసుకుంటా ఏదైనా మరమ్మత్తులు వచ్చిన వెంటనే మరమ్మత్తులు చేయాలని లేని పక్షంలో వేరే బస్సులను వేయాలని తెలిపారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవలసిన బాధ్యత సంబంధిత డిపో మేనేజర్లదే అని ఆదేశించారు.ప్రయాణికుల సౌకర్యార్థం, సూచిక బోర్డులను, బస్సు టైమింగ్ వివరాలను మరియు హెల్ప్ డెస్క్ ను ప్రతి బస్టాండు నందు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికులకు అవసరమైన బస్సు సమయంలో పట్టిక అందుబాటులో ఉండాలని డ్రైవర్లు కండక్టర్లు చిరునవ్వుతో ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవాలని, ప్రయాణికులు కోరిన చోట వారిని దింపాలని తెలిపారు. బస్సులను క్రమం తప్పకుండ శుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే. ప్రతి బస్సు స్టేషన్ల నందు ప్రయాణికులు. త్రాగడానికి ఆర్ వో త్రాగునీరునే అందించాలని తెలిపారు. బస్ స్టేషన్లలో గల షాపులలో వుండే వస్తువులను ఎమ్మార్పీ ధరలకె అమ్మాలని, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మ రాదని ఆదేశించారు.

ఆలా అమ్మిన దుకాణం పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎదో ఒక సమయంలో అనుకోకుండా బస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తానాని తెలిపారు.ఈ సమావేశంలో తిరుపతి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి కనితి వెంకట్రావు, తిరుపతి బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి రామచంద్ర నాయుడు, తిరుమల డిపో మేనేజర్ విశ్వనాథం, తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

## రోడ్డుపై చెత్త వేయొద్దని చెప్పినందుకు పరిశుద్ధ కార్మికుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి: ఎర్రం శ్రీనివాస్ లు



ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఉప్పల్ సర్కిల్ నందు చెత్తను తొలగించుటకు సుమారు 500 మంది ఉదయం 5 గంటల నుండి విధులు నిర్వర్తిస్తూ చెత్తను తొలగించుటకు వారి ప్రాణాలను లెక్కచేయకుండా విధుల్లో పాల్గొంటారు. అదే మాదిరిగా ఉదయం హబ్సిగూడ డివిజన్ లోని రామ్ రెడ్డి నగర్ నందు రోడ్లపై ఉన్న చెత్తను తొలగించడం జరిగింది. అదే క్రమంలో చెత్తను తొలగించిన తరువాత ఒక వ్యక్తి బకెట్ నందు చెత్తను తీసుకువచ్చి రోడ్డు పై వేస్తుండగా అక్కడ పనిచేస్తున్న జిహెచ్ఎంసి కార్మికులు మరియు సుప్రవైజర్ శ్రీనివాస్ చెత్తను వేయొద్దంటూ ఆ వ్యక్తిని కోరడం జరిగింది, ఆ వ్యక్తి చెత్తను అక్కడే వేసి వారిని తిడుతూ దుర్భాషలాడారు. అంతే కాకుండా మున్సిపల్ కార్మికులు సూపర్వైజర్ శ్రీనివాస్ కార్మికులు సుజాత ,జానకి. సుజాత, దేవి అనే కార్మికుల పై దాడి చేశారు. ప్రజల ఆరోగ్యం కాపాడుటకు వారి ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ఉదయం ఐదు గంటల నుండి పనిచేసే పరిశుద్ధ కార్మికుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాసులు, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు గుంటోజు భీష్మాచారి ,గూస్ల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# వడదెబ్బతో మహిళా మృతి



మిర్యాలగూడ (ప్రశ్న న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ కు చెందిన కొల భాగ్యమ్మ(54) శుక్రవారం అనగా ఈ నెల 10 తేదీ న వడ దెబ్బతో మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇటీవల ఎండలు ఉధృతం కావడంతో ఎండ వేడిమికి తట్టుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులలో ఒకరైన కుమారుడు కోలా నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సహాయం అందించాలని ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

# తెలంగాణ స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా మట్టపర్తి రమేష్ ఎన్నిక

**- ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ గా మట్టపర్తి రమేష్**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఈనెల 26న స్టేట్ ఒలంపిక్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్టేట్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి సమక్షంలో తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్ అశోక్ హైదరాబాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సెక్రెటరీగా ధనుంజయ్ గౌడ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్, ట్రెజరర్ గా కే కృష్ణని మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ గా మట్టపర్తి రమేష్ ను ఎన్నుకున్నారు. మట్టపర్తి రమేష్ ఎన్నిక పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు పుట్ట శంకరయ్య, క్రిస్టోఫర్ బాబు, క్రీడా సంఘాలు మరియు పుర ప్రముఖులు అభినందనలు తెలియజేసారు.

# ఆదివాసులపై హత్యాకాండను అపాలి

**- మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలి**
**- ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా జగిత్యాలలో శాంతి ర్యాలీ**




**జగిత్యాల,** :ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం ఆదివాసులపై చేస్తున్న హత్యాకాండను అపాలని ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జగిత్యాల లో వామపక్ష, ప్రజాతంత్ర, అంబేద్కర్ వాదుల, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా నాయకులు శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగర్ వెంటనే ఆపాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి కాల్పుల విరమణ ప్రకటించాలని పేర్కొన్నారు.ఆదివాసులపై ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితొ విచారణ జరిపించాలని, అలాగే రాజ్యాంగం లోని 5, 6వ షెడ్యూల్ ని అమలుపరిచి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.అమరుల భౌతిక కాయాలన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వానికి నాయకులు విజ్ఞప్తి చేశారు.జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కని ప్రాథమిక హక్కులను హరించే ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని ప్రజలకు ఈ వాస్తవాలు తెలియనీయకుండా వారిని మతమౌఢ్యులుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు.ప్రజలు మేలుకోకపోతే అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను లేకుండా చేయాలని ప్రయత్నిస్తుందని ఈ విషయాల్లో ప్రజలు ప్రశ్నించే గొంతులకు అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, పౌర హక్కుల సంఘం నాయకులు పొన్నం రాజమల్లు, భారత్ బచావో నాయకులు పిట్టల నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు చింత భూమయ్య, గల్ఫ్ బాధిత సంఘం నాయకులు జిల్లా రవి గౌడ్ ,డి ఎల్ పి ఓ జిల్లా అధ్యక్షులు ఈ ప్రమోద్ కుమార్, ఏఐకేఎంఎస్ నాయకులు గాజంగి రాజేష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దర్శాల గుట్ట పై నిర్మించిన స్టేజి కూల్చివేత

**- అక్రమ నిర్మాణమంటూ భాజపా నాయకుల పిర్యాదు**
**- పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో కూల్చివేత**
**- పోలీస్, రెవెన్యూ అధికారుల సమయస్పూర్తికి హాట్సాఫ్**







ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) సింగారం గ్రామ శివారులో ఉన్న దర్శాల గుట్ట పైన ఉర్సు ఉత్సవాల సందర్భంగా నిర్మించిన స్టేజిని తెల్లవారుజామున తహశీల్దార్ సుజాత ఆధ్వర్యంలో ఎస్సై రమాకాంత్ నేతృత్వంలో సుమారు 100 మంది పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని దర్శన గుట్టపై నిర్మించిన నూతన స్టేజిని కూల్చి వేశారు. పర్మిషన్ లేకుండా నిర్మాణం చేశారని ఆ నిర్మాణాన్ని తొలగించాలని భాజపా నాయకులు ఫిర్యాదు చేయడంతో, పూర్తి ఆధారాలు సేకరించి సంబంధికులకు నోటీసులు అందజేసి అధికారులు స్టేజిని కూల్చి వేశారు.

### దర్శాల గుట్టను సందర్శించొద్దు

### 144 సెక్షన్ అమల్లో ఉంది తహశీల్దార్ సుజాత

సింగారం గ్రామ శివారులో ఉన్న దర్శాల గుట్ట వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవ్వరు అక్కడికి వెళ్ళద్దని తాహశీల్దార్ సుజాత తెలియజేశారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పుడు ప్రజలెవరు గూమి గూడొద్దని ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని తహశీల్దార్ సుజాత హెచ్చరించారు.

### పోలీస్, రెవెన్యూ అధికారుల సమయస్పూర్తికి హాట్సాఫ్

కొన్నిసార్లు కొందరి సమయస్ఫూర్తి ఎంతోమందిని సమస్యల నుంచి గట్టెక్కిస్తాయి. అలాగే మరికొన్నిసార్లు ప్రాణాపాయ స్థితి నుంచి కూడా బయటపడేస్తుంది ఇందుకు నిదర్శనంగా అధికారులు చూయించిన సమయస్ఫూర్తి వల్ల భారీ విధ్వంసాన్ని దాడులను అడ్డుకున్నారు. దర్శల గుట్ట మీద నిర్మించిన స్టేజి కూల్చివేత ఘటనలో ఎంతో సమయస్ఫూర్తితో రెవెన్యూ, పోలీస్ అధికారులు సమస్యను సద్దుమణిగించారు. వివిధ వర్గాల మధ్య వైశ్యామ్యాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ముందే గ్రహించి, 144 సెక్షన్ అమలు చేసి భారీ ప్రమాదాన్ని తప్పించారు. భాజపా నాయకులు అక్రమ కట్టడంపై ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. భాజపా నాయకులు రావడంతో మా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కూలుస్తారా అంటూ కొందరు గ్రామస్తులు ఎదురు తిరగడంతో గొడవ మొదలైంది. సమస్య పెద్దది కాకుండా ఎక్కడి వారిని అక్కడే అరెస్టు చేసి ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్కు తరలించారు. 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరు అక్కడికి వెళ్ళవద్దు అని తహశీల్దార్ సుజాత హెచ్చరించారు. పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో, సమయస్ఫూర్తితో సమస్యను సద్దుమనిగేలా చేశారు.

## డా, తిరునగరి వెంకటేశ్వర స్వామి కి

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ఏ ఐ గ్రాడ్యూ యేషన్ పట్టా ప్రదానం

**ఏ ఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఎలక్ట్రో మాగ్నేటిక్ రేడియేషన్ కి చెక్**



హైదరాబాద్( ప్రశ్న న్యూస్ ) తెలంగాణ టి హబ్ లో డా? తిరునగరి వెంకటేశ్వర స్వామికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రాడ్యుయేషన్ పట్టా ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ గ్లోబల్ సమ్మిట్ ద్వారా సంజీవని యాంటీ రేడియేషన్ పిరమిడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టి కన్సల్ట్ చైర్మన్ సందీప్ మక్తల, డిజిప్రెన్యూర్ ఏ ఐ తెలుగు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ బూట్ క్యాంపు ద్వారా భవిష్యత్ లో ఏ ఐ స్కిల్స్ క్రియేట్ అండ్ లీడ్ నిర్వహించిన నిఖిల్ గుండా కి గ్రీన్ ట్రీస్ ఎనర్జి డాట్ కామ్ ద్వారా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరునగరి స్వామి మాట్లాడుతూ ఐ టి రంగం నేడు రేడియేషన్ పొల్యూషన్ తో గడగడ లాడిస్తుందని, ప్రతి ఇంటిలో రేడియేషన్ అధిక శాతం ఉండడంతో అనేక జబ్బులకు గురవుతున్నారని ప్రొద్దున మనం లేచినప్పటి నుండి రేడియేషన్ జోన్ లో నే బతుకుతున్నామని డాక్టర్ తిరునగరి స్వామి అన్నారు. మనం గతంలో ఎన్నడూ చూడని ఫర్టిలిటి సెంటర్లు పుట్ట గొడుగుల్లా విస్తరిస్తున్నాయని, నిద్రలేమి, సంతాన లోపం తో నేటి యువత స్ట్రెస్ కి గురౌతున్నారు. మనం ఇంతకాలం లాప్ టాప్, మొబైల్ ఫోన్లలో మాత్రమే రేడియేషన్ ఉంటుంది అనుకున్నాం అంతకు మించిన రేడియేషన్ ప్రతి ఇంటిలోను ఉన్నమాట నిజం. హెయిర్ ఫాల్, స్లీప్ లెస్ నెస్, మైగ్రెన్ తలనొప్పి, నరాలు బలహీనత, కిడ్నీ మరియు హార్ట్ ప్రాబ్లెమ్, హియరింగ్ ప్రాబ్లమ్స్, వీర్య కణాల బలహీనత, మెమరీ లాస్, బ్రెయిన్ కాన్సర్, డి యన్ ఏ డామేజ్ కావడానికి కూడ రేడియేషన్ కారణమని డబ్ల్యూ హెచ్ ఓ నివేదిక లో వెల్లడించారు. ఐ టి, ఏ ఐ రంగాలతో బాటు ప్రతి ఇంటిలోను ఈ రేడియేషన్ భూతానికి చెక్ పెట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ప్రస్తుతం జి టెల్ - గ్రీన్ ట్రీస్ ఎనర్జీ సంస్థ తెలుగు రాష్ట్రాలలో రేడియేషన్ అవేర్ నెస్ డ్రైవ్ చేపట్టింది. ప్రతి ఇంటిలోను, ఆఫీసు ల్లోను, ఎంత రేడియేషన్ ఉన్నదో రేడియేషన్ డిటెక్టర్లతో మన ఇంటికి వచ్చి మన కళ్ళకి చూపిస్తున్నారు. రేడియేషన్ నుండి వచ్చే వ్యాధుల నుండి అప్రమత్తం గా ఉండండి. బ్యూటీ పార్లర్లలో నిత్యం ఉపయోగించే హెయిర్ డయర్ లో రేడియేషన్, ఖరీదైన ఫెషియల్ మిషన్ లో రేడియేషన్, హెయిర్ థెరపీ లో రేడియేషన్, పెడిక్యూర్ మిషన్ లో రేడియేషన్. స్టీమ్ లో రేడియేషన్. హెయిర్ ఫాల్ కి, కాన్సర్ లకు అసలైన కారణం ఈ ఎం ఎఫ్ రేడియేషన్. జి టెల్ సంస్థ నుండి మా ఇంజనీర్ లు అనిల్, గౌతమ్, స్వాతి, సుహాని ప్రతి రోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు రేడియేషన్ అవేర్నెస్ డ్రైవ్ ద్వారా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో సేవలు అందిస్తున్నారు. అతి త్వరలో జి టెల్ సంస్థ మహిళల కోసం రేడియేషన్ లేని బ్యూటీ పార్లర్ లను ప్రారంభిస్తున్నామని తిరునగర స్వామి తెలిపారు.

# నేడు వనపర్తిలో జనభేరి బహిరంగ సభ

**- జనభేరి మోగించి సమస్యలను పరిష్కరించుకుందాం - జిల్లా ప్రజలకు రాచాల పిలుపు**



వనపర్తి (ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై బుదవారం నిర్వహిస్తున్న జనభేరి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జనభేరి బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.ప్రజాక్షేత్రంలో తిరిగినప్పుడు వనపర్తి జిల్లా పరిధిలో మా దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రజల సమక్షంలో తెలపాలనే ఉద్దేశంతో జనభేరి సభను నిర్వహిస్తున్నామన్నారు.
జిల్లా నలుమూలల నుంచి వచ్చిన మరియు గుర్తించిన సమస్యలను ప్రజల ముందు ఉంచుతామని, జనభేరి మోగించి.. ప్రభుత్వంతో సమస్యలను పరిష్కారం చేయించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సభకు ముఖ్య అతిథిగా బీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మరియు పలు ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నారన్నారు. ప్రముఖ జానపద గాయకుడు జంగిరెడ్డి మరియు ఢీ షో విన్నర్ జానులిరి కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాచాల విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు చింతపల్లి సతీష్ గౌడ్, పాండురంగ యాదవ్, గోటూరి రవీందర్, వివి గౌడ్, బత్తుల జితేందర్,కొన్నూర్ గూడుషా, దేవర శివ, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, ధర్మేందర్, ఆస్కని రమేష్, అక్కల మల్లేష్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, యశ్వంత్, శ్రీనివాస్ గౌడ్, రేనట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రు వర్ధంతి

**నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భారతదేశ తొలి ప్రధానిగా, రాజనీతిజ్ఞుడుగా దేశ అభివృద్ధికి పునాది వేసిన దేశం మరువని దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. చాచా నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి విముక్తి పొందిన భారతదేశ తొలి ప్రధానిగా ఆయన దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి సాధించేలా పాలన కొనసాగించారన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి దేశం అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా కృషి చేశారన్నారు. నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూ ను చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రు అని సంబోధిస్తారని, ఆ మహనీయుడు నెహ్రూ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మళ్లీ అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు స్పష్టంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, టెలికాం సభ్యులు బోదాసు కనకరాజు, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ కౌన్సిలర్స్ బాలశెట్టి సుందర్ రాజ్, తలుగు అనిల్, బాలపాసి, సుందర్ లాల్ కోరి, పోస్ట్ ఆఫీస్ వాసు, మాధవరావ్, వెంకట్ యాదవ్, జానీభాయ్, జయప్రకాష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు గులాం మతిన్, కసనబోయిన రాము, శ్రీకాంత్, ప్రణయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో శ్రీకాళహస్తి టిడిపి నాయకులు సందడి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ కడపలో మూడు రోజులపాటు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీవిని ఎరుగని రీతిలో కడప గడ్డమీద టిడిపి జెండా రెపరెపలాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి పట్టణం నుంచి వేలాదిమంది స్వచ్ఛందంగా మహానాడుకు తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, గాదిపాకుల గోపి, బాలాజీ రెడ్డి, ఖాదర్, మహిళా నాయకులు రేణుకాదేవి, కృష్ణవేణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్ట్



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎం.మురళి (22), జె.శ్యామ్ రాజ్ (21), ఎం సంజయ్ కుమార్ (22) అనే వారిని సోమవారం అరెస్టు చేసి వారి నుంచి 13 కిలోలు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు శ్రీకాళహస్తి డిఎస్పి కే.నరసింహమూర్తి తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం నుండి తమిళనాడు రాష్ట్రంలోని అంబత్తూర్ ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులు శ్రీకాళహస్తి ఎంజిఎం ఆసుపత్రి సర్కిల్ వద్ద, చెన్నై వెళ్లే బస్సు కోసం ఎదురు చూస్తూ ఉండగా వారిని పట్టుకున్నారు. తమకు పక్క సమాచారం రావడంతోనే అక్కడికి వెళ్లి వారిని అరెస్టు చేశామని ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన ముద్దాయిలపై తమిళనాడులో పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిసింది. పారిపోయిన మరో ఇద్దరు నిందితులను పట్టుకునే దిశగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కేసులో ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన టూ టౌన్ సిఐడి నాగార్జున రెడ్డి, ఎస్సై పార్థసారథి, సిబ్బంది బాలకృష్ణ,శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, నందకుమార్ ప్రవీణ్ సుధాకర్,రేగా లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించినట్లు తెలియజేశారు.

## మహానాడుకు తొట్టంబేడు టిడిపి నాయకులు



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ కడపలో మూడు రోజులపాటు నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిల్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీవిని ఎరుగని రీతిలో కడప గడ్డమీద టిడిపి జెండా రెపరెపలాడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి తొట్టంబేడు మండలం నుంచి వేలాదిమంది స్వచ్ఛందంగా మహానాడుకు తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు, కామేష్ యాదవ్, వెంకటాచలం, మునిరత్నం ,లెక్కల మురళి నాయుడు, కమల్ లీగల్ సేల్, ఎస్సీ సెల్ వెంకటసుబ్బయ్య, విజయ్ కుమార్, భాస్కర్, సుసేకర్, యూనిట్ ఇంచార్జ్ మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ కు నూతన విద్యాసౌధం

## - 200కోట్లతో స్కూల్ కాంప్లెక్స్

**- సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు నిదర్శనం-యంగ్ ఇండియా స్కూల్**

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్: ఆది శ్రీనివాస్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గానికి శుభవార్త.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో,రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి ఫలితంగా వేములవాడలో రూ.200 కోట్ల వ్యయంతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్" నిర్మాణానికి విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మంగళవారం అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా పాఠశాలలు అభివృద్ధి చేస్తామని తెలిపారు. సుమారు 20-25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడే ఈ పాఠశాలలో విశాలమైన క్రీడా ప్రాంగణం, డిజిటల్ తరగతులు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత బోధన, ల్యాబ్‌లు, లైబ్రరీలు, మినీ థియేటర్, ఉపాధ్యాయుల నివాస గృహాలు వంటి అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నట్టు చెప్పారు.ప్రపంచ స్థాయిలో పోటీపడగలిగే విధంగా సిలబస్ రూపొందించనున్నామని తెలిపారు. లక్షల్లో ఫీజులు చెల్లించలేని సామాన్య కుటుంబాలకు ఇది దీవెనగా నిలుస్తుందన్నారు. స్కూల్ కాంప్లెక్స్ మంజూరుపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేసి, సీఎం రేవంత్ రెడ్డికి, విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి.



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి తెలుగు సినీ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు.

## విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో ముందస్తు చర్య..!

## విద్యకు ప్రాధాన్యతనిచ్చిన సీఎం రేవంత్..!!

**- కాంగ్రెస్ పార్టీ ఫాజుల్ నగర్ గ్రామాధ్యక్షులు : కొండవేని తిరుపతి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణలో విద్యా రంగం కొత్త ఊపుమీద సాగుతోంది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో విద్యకు ఇచ్చే ప్రాధాన్యతను ప్రతి చర్యలోనూ స్పష్టంగా గమనించవచ్చు. ఈ క్రమంలో, ఈసారి వేసవి సెలవులు ముగియక ముందే, పాఠశాలలు పునఃప్రారంభమయ్యే 20 రోజుల ముందుగానే విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలలకు చేర్చడం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి జరిగిందని,ఇది కేవలం విద్యార్థులకే కాదు, వారి తల్లిదండ్రులకూ మానసిక ఊరటనిచ్చే అంశమని హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొండవేని తిరుపతి సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాఠ్యపుస్తకాల కోసం కొన్ని వారాలు ఎదురు చూసినా విద్యార్థులకు అందేవి కాదని, ఇప్పుడు అయితే ప్రారంభ రోజునే విద్యార్థుల చేతిలో పాఠ్య పుస్తకాలు ఉండేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం, విద్యలో శ్రద్ధ చూపుతోందని నిరూపిస్తుందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో విద్యకు ఉన్న ప్రాధాన్యతకు నిదర్శనమని, "విద్యను ఒక దశగా కాదు, దశ దాటే దారిగా చూస్తున్నా" అనే ఆయన పదాలు ప్రస్తుతం యథార్థమవుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల,ఉపాధ్యాయుల నియామకం,డిజిటల్ విద్య, అన్నింటిలోనూ స్పష్టత కనిపిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ మార్పును స్వాగతిస్తున్నారని, ఒక ముఖ్యమంత్రి విద్యపై ఇంత ఆసక్తితో ముందుకెళ్తే, భవిష్యత్ తరాలు వెలుగులో నడుస్తాయని ఆశలు వ్యక్తమవుతున్నాయన్నారు. విద్యలో అభివృద్ధి దేశ అభివృద్ధికి ప్రథమ అడుగు అని, అందుకే రేవంత్ రెడ్డి లాంటి చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, ఈ నేపథ్యంలో విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కొండవేని తిరుపతి వెల్లడించారు.

## స్థానిక కార్మికులకే ఉపాధి కల్పించాలి

**- సిపిఎం పార్టీ కన్వీనర్ : గురజాల శ్రీధర్ డిమాండ్**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్థానిక భవన నిర్మాణ కార్మికులకే పని కల్పించాలని బోయినిపల్లి మండల తహశీల్దార్ నారాయణరెడ్డి కి మంగళవారం సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లోని కార్మికులు పెద్ద ఎత్తున నిరుద్యోగంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఆంధ్రా ప్రాంతానికి చెందిన కార్మికులు ఇక్కడికి వచ్చి స్థానికుల ఉపాధిని భరోసా లేకుండా చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జరుగుతున్న నిర్మాణాల్లో ప్రాధాన్యత స్థానిక సుతారి కార్మికులకే ఇవ్వాలని ఆయన కోరారు. ఈ విషయంపై తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే, మండల కార్యాలయం ఎదుట తీవ్ర ఆందోళన కార్యక్రమానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు ఎడపల్లి బాబు, బొజ్జ శ్రీను, రెడ్డి వెని కనకయ్య, ఎడపల్లి రాజు, కన్నం శంకర్, బొడ్డు చిరంజీవి, లింగంపల్లి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సంక్షేమంలో

## కాంగ్రెస్ ప్రభుత్వ రికార్డు

**- కోటి రూపాయల బీమా..! కుటుంబాలకు కారుణ్య నియామకాలు..!!**

**- బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) విద్యుత్ కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేర్చిన నూతన చర్యలు దేశ చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలిచాయని బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు రూ.కోటి బీమా సదుపాయం అందజేయడం ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఇప్పటివరకు తీసుకోని మెలకువ చూపినట్టు గుర్తించబడిందని,విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.1 కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారని,ఇది ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగించడమే కాకుండా, ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి మక్కువ చూపుతున్నదానికి స్పష్టమైన సంకేతమని,అలాగే, జోగు నరేష్ సతీమణి జోగు సుష్మకు విద్యుత్ శాఖలో కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వం మానవతా దృష్టితో విద్యుత్ కార్మికుల కుటుంబాలకు సేవలు అందించడంలో చూపిన దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని,విద్యుత్ శాఖలో ఉద్యోగుల భద్రతను ప్రధానంగా కట్టుబడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు ఉద్యోగుల సంక్షేమానికి మంచి ప్రేరణగా నిలుస్తున్నాయన్నారు.భర్తీ, బీమా, భద్రత వంటి అంశాలలో ఇంతస్థాయిలో శ్రద్ధ పెట్టిన ప్రభుత్వం ఇప్పటివరకు చూడలేదని,విద్యుత్ కార్మికుల సంక్షేమానికి అంగీకారం చూపిస్తూ,ప్రభుత్వం నిర్వహించిన ఈ చర్యలు ఇతర ప్రభుత్వాలకు కూడా మార్గదర్శకంగా నిలవనున్నట్లు బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కొనియాడారు.

## సీపీఐ జిల్లా మహాసభల

## భవన కార్మికుల కరపత్రం ఆవిష్కరణ



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, కొదురుపాక,కొత్తపేట గ్రామాలలో మంగళవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ జిల్లా నాలుగో మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 12, 13 తేదీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాల్‌లో జరగనున్న ఈ మహాసభల కరపత్రాన్ని ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను ప్రధానంగా ఎత్తి చూపుతూ పలు కీలక డిమాండ్లు వెలిబుచ్చారు. ముఖ్యంగా లేబర్ కార్డుల రీన్యూవల్ ప్రక్రియలో విస్తరించే ఇబ్బందులను ఆయన పేర్కొన్నారు. మూడునెలలు గడిస్తే కార్డులు లాప్స్ అవుతున్నాయని, కొత్త కార్డులు అందక, పాతవన్నీ రీన్యూవల్ కాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అలాగే మెడికల్ టెస్టుల పేరుతో ఒక్క కార్మికుడిపై రూ.3,500 వసూలు చేస్తున్నారని, ఆ రిపోర్టులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనికిరావడం లేదని, మళ్లీ టెస్టులు చేయిస్తున్న దారుణ పరిస్థితి నెలకొన్నదని విమర్శించారు. మెడికల్ టెస్టులు రద్దు చేయాలని, కార్మిక సంక్షేమ నిధులను దుర్వినియోగం చేయకుండా కాపాడాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల కుటుంబ సంక్షేమం కోసం వివాహానుకూలంగా రూ.1 లక్ష,ప్రసవానికి రూ.50 వేలు,సహజ మరణానికి రూ.5 లక్షలు,ప్రమాద మరణానికి రూ.10 లక్షలు,55 ఏండ్ల పైబడి ఉన్న కార్మికులకు నెలకు రూ.5,000 పెన్షన్ ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చిన విధానాన్ని తప్పుపడుతూ, కార్మిక హక్కులను రక్షించాలని కోరారు. నిత్యావసరాలపై జీఎస్టీ రద్దు చేయాలని, వలస కార్మికుల వల్ల స్థానికులకు ఉపాధి కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని, ఇసుక పర్మిషన్ల విషయంలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో లింగాల వెంకటి,ఇల్లందుల విక్రమ్,ఇల్లందుల రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## వైద్యారోగ్య శాఖలో

## పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

**కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా, ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గానూ 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గానూ 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గానూ 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగిత రాణా ను

## కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో**

**అదనపు తరగతి గదులకు నూతన భవనం ఏర్పాటు**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల కోసం నూతన భవనం ఏర్పాటు కోసం తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగిత రాణా ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుక నగర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం స్కూల్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నర్సింహా రెడ్డి ని గతంలో కలవగా నూతన భవనం ఏర్పాటు కోసం 236 లక్షల రూపాయల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తన దృష్టికి తీసుకురాగా అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు వచ్చిన ఫైల్ ని వెంటనే మంజూరు చేయాల్సిందిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలో బడ్జెట్ అప్రూవల్ చేయించి శాంక్షన్ కి పంపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# గుండెల్లో గిటార్ మోగించిన అదా శర్మ.. 'హార్ట్ అటాక్' తెప్పించే పిక్స్

'1920' అనే దెయ్యాల సినిమాతో ఇండస్ట్రీలోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది ముంబై బ్యూటీ అదా శర్మ. కానీ తెలుగులోకి మాత్రం 'హార్ట్ అటాక్' చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాతోనే తెలుగు కుర్రాళ్ల గుండెల్ని కొల్లగొట్టింది అదా శర్మ. ఆ తర్వాత సన్ ఆఫ్ సత్యమూర్తి, క్షణం సినిమాలతో మంచి విజయాలు కూడా అందుకుంది. కానీ ఎందుకో తెలుగులో పెద్దగా అదా క్లిక్ అవ్వలేదు.



# అతడి పెదవులు తగలగానే వాంతులు చేసుకున్నా: రవీనా టాండన్

90వ దశకంలో బాలీవుడ్‌ను రూల్ చేసిన అగ్రతారల్లో నటి రవీనా టాండన్ ఒకరు. 1991లో 'పత్తర్ కే ఫూల్' సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు ఆ తర్వాత తన కెరీర్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ స్టార్ నటి తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన సహనటుడితో అనుకోకుండా జరిగిన లిప్-టచ్ వల్ల తాను వాంతులు చేసుకున్నానని సంచలన వ్యాఖ్యలు చేసింది.కెరీర్ ప్రారంభం నుంచీ ముద్దు సన్నివేశాలకు, రొమాంటిక్ సీన్స్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది రవీనా. అయితే, ఒక సినిమా షూటింగ్‌లో అనుకోని సంఘటన జరిగిందంటూ రవీనా వివరించారు. "నాకు బాగా గుర్తుంది. ఒక సినిమాలో హీరో నన్ను రఫ్‌గా హ్యాండిల్ చేయాల్సిన సీన్ అది. ఆ సన్నివేశం షూట్ చేస్తుండగా, అనుకోకుండా అతడి పెదవులు నా పెదాలను తాకాయి. అక్కడ ముద్దు పెట్టుకోవాల్సిన అవసరం లేదు, అది కేవలం పొరపాటున జరిగింది" అని ఆమె తెలిపారు.

ఈ సంఘటన తనను తీవ్ర అసౌకర్యానికి గురి చేసిందని, "నాకు వికారంగా అనిపించింది. లైట్ తీసుకోలేకపోయాను. వెంటనే వాష్‌రూమ్‌లోకి వెళ్లి వాంతులు చేసుకున్నాను. ఆ తర్వాత బ్రష్ చేసుకొని దాదాపు వంద సార్లు ముఖం కడుక్కున్నాను" అంటూ షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఆ నటుడికి ఎలాంటి చెడు ఉద్దేశం లేదని.. ఆ సంఘటన తర్వాత ఆ హీరో వచ్చి తనకు క్షమాపణ కూడా చెప్పాడని, అయినా తనకు అది తట్టుకోలేకపోవడం వల్ల అలా జరిగిందని రవీనా చెప్పుకొచ్చారు. రవీనాకు ముద్దు సన్నివేశాలంటే అసౌకర్యంగా ఉన్నప్పటికీ, తన కూతురు రాషా థడానీ విషయంలో మాత్రం ఎలాంటి నిబంధనలు పెట్టనని తెలిపారు. "పాత్ర డిమాండ్ చేసి, తన కూతురు సౌకర్యంగా భావిస్తే, అలాంటి సన్నివేశాలు చేయడంలో నాకు అభ్యంతరం లేదు. ఎవరూ కూడా ఇష్టం లేని పనిని బలవంతం చేయకూడదు" అని రవీనా పేర్కొన్నారు. రవీనా టాండన్ ఇటీవల 'కేజీఎఫ్ 2' చిత్రంలో కీలక పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించారు.

# క్రూయిజ్ షిప్‌లో నవ్వుల సునామీ.. 'హౌస్‌ఫుల్ 5' ట్రైలర్ వచ్చేసింది




బాలీవుడ్‌లో నవ్వుల జాతర సృష్టించిన 'హౌస్‌ఫుల్' ఫ్రాంచైజీ నుంచి తాజాగా మరో చిత్రం రాబోతుంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నాలుగు చిత్రాలు రాగా.. తాజాగా 5వ చిత్రం రాబోతుంది. అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేష్ దేశ్‌ముఖ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. తరుణ్ మన్సుఖానీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. నడియాడ్‌వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాడ్‌వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూన్ 06న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక లగ్జరీ క్రూయిజ్ షిప్‌లో జరిగే మర్డర్ మిస్టరీ చుట్టూ ఈ సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఒక బిలియనీర్ హత్యకు గురవగా.. అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, అభిషేక్ బచ్చన్ పాత్రలు నిందితులుగా ఉంటాయి. అయితే ఆ హత్య చేసింది ఎవరనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఈ చిత్రం బాలీవుడ్‌లో ఇటీవలి కాలంలో అతిపెద్ద తారాగణాలలో ఒకటిగా నిలిచింది. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, అభిషేక్ బచ్చన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సంజయ్ దత్, జాకీ ష్రాఫ్, ఫర్దీన్ ఖాన్, శ్రేయాస్ తల్పడే, నానా పటేకర్, డీనో మోరియా, నర్గీస్ ఫక్రి, సోనమ్ బజ్వా, చిత్రాంగద సింగ్, సౌందర్య శర్మ, చుంకీ పాండే, జానీ లివర్, నికితిన్ ధీర్, రంజీత్ తదితరులు నటించబోతున్నారు.

# థియేటర్ తర్వాత నేరుగా యూట్యూబ్‌కి.. ఆమిర్ ఖాన్ సంచలన నిర్ణయం

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి చిత్రం 'సితారే జమీన్ పర్' విషయంలో ఓ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ మూవీని థియేటర్లలో విడుదలైన తర్వాత, నేరుగా యూట్యూబ్‌లో అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. థియేటర్లలోకి విడుదలైన ఎనిమిది వారాల తర్వాత దీన్ని నేరుగా యూట్యూబ్‌లోకి తీసుకురానున్నారట. పే-పర్-వ్యూ మోడల్‌లో ఇది ప్రేక్షకులకు యూట్యూబ్‌లో అందుబాటులో ఉంటుందని వార్తలు వస్తున్నాయి. దీంతో ఈ సినిమా చూడాలనుకునే ప్రేక్షకులు యూట్యూబ్‌లో కొంత రుసుము చెల్లించి వీక్షించాల్సి ఉంటుంది.సాధారణంగా సినిమాలు థియేట్రికల్ రన్ తర్వాత నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్ వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో విడుదలవుతాయి. అయితే, ఆమిర్ ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టి, నేరుగా అందరికి అందుబాటులో ఉన్న యూట్యూబ్‌లో సినిమాను విడుదల చేయాలని నిర్ణయించడం బాలీవుడ్‌లో పెద్ద చర్చకు దారితీసింది. ఈ వినూత్న విధానం ప్రేక్షకులకు ఎంతవరకు చేరువవుతుందో వేచి చూడాలి. ఇక, దీని డిజిటల్ హక్కులను ఇప్పటి వరకూ ఏ ఓటీటీ సంస్థలకు ఆమిర్ విక్రయించలేదని, దానికి కారణం మూవీ థియేటర్ తర్వాత నేరుగా యూట్యూబ్‌కి రానుందని కథనాలు వెలువడుతున్నాయి. కాగా, ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వంలో తెరకెక్కిన స్పోర్ట్స్ డ్రామా అయిన 'సితారే జమీన్ పర్'ను 2018లో వచ్చిన స్పానిష్ చిత్రం ఛాంపియన్స్ ఆధారంగా రూపొందించారు. జూన్ 20న విడుదల అవుతున్న ఈ సినిమాలో జెనీలియా కీలక పాత్రలో నటించారు. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి దివ్య నిధి శర్మ కథ అందించారు.



## నిఘా నేత్రాల పర్యవేక్షణ కరువు?

## అంబేద్కర్ చౌరస్తాలో పర్యవేక్షణ లోపం?

**వాహనాల ఛానల్ పై పోలీసుల జులుం?**

**మండిపడుతున్న సామాన్య ప్రజలు?**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ ప్రధాన కూడలిలో నిఘా నేత్రాల పర్యవేక్షణ లోపించిందని స్థానికుల నుండి పలు విమర్శలు తావిస్తున్నాయి ముఖ్యంగా చౌరస్తాలో బందోబస్తు నిర్వహిస్తున్న ఈ మధ్యకాలంలో వచ్చిన కానిస్టేబుళ్లు ఒక్కొక్కరు చొప్పున చౌరస్తాలో డ్యూటీ నిర్వహిస్తుంటే వారే ఫోన్ మాట్లాడుతూ కుర్చీలలో కూర్చుంటూ బాతకానాలు చేస్తూ కనబడ్డ వేకిల్స్ ను ఫోటోలు కొట్టి ప్రజలు నానారకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సామాన్య ప్రజలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారా దీనితో వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనుండి అయినా పోలీసులు తమ తీరు మార్చుకొని సామాన్య ప్రజలకు అందుబాటులో విధంగా ఉండే విధంగా సేవలు చేయాలని ప్రజలు కోరుతున్నారు కాలేజీలకు పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో ముగ్గురు ముగ్గురు గా వెహికల్ పై డ్రైవింగ్ లైసెన్స్ లేదు బండి పేపర్స్ లేవు ఇవేవీ లేకుండా ఇష్టం వచ్చిన రీతిలో ముగ్గురు ముగ్గురు వెహికల్ పై వెళు తుంటే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ఇదంతా సామాన్య ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. చౌరస్తాలో కూర్చుని సెల్ ఫోన్లు మాట్లాడుతూ బాతకానాలు చేస్తూ రాజకీయ నాయకులత ముచ్చట్లు చెబుతూ సమయపాలన పాటించకుండా వారి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారు. పై స్థాయిలో ఉన్న అధికారులు వీరిపై దృష్టి పెట్టి కట్టడి చేయకపోతే లాండ్ ఆర్డర్ శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

- నిర్మాణానికి ఇసుక ఉచితం
- నియోజకవర్గానికి అదనంగా 1750 ఇండ్లు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు
- దళారులను నుంచి పైరవీ చేయాల్సిన అవసరం లేదు
- ఎవరైనా డబ్బులు అడిగితే అధికారులకు స్వయంగా ఫోన్ చేయాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు 370 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు విప్,జిల్లా కలెక్టర్ తో కలిసి అగ్రహారం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరగా దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు,రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ,రూ. 500 కే వంటగ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు.

**- పారదర్శకంగా ప్రభుత్వం నిధుల విడుదల**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవీ లాంటివి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికీ రూ.1 ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.

**- 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం**

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, వేములవాడ అర్బన్ మండలంలో 370 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత 1 లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే 1 లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

**- నిర్మాణాలకు ఇసుక ఉచితం**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని, నిర్మాణానికి అవసరమైన ఇసుకను మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు.

30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్,ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, తహశీల్దార్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో డాక్టర్ రవీందర్ సహకారం అభినందనీయం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు : డాక్టర్ మధు మహేష్**

**- ఘనంగా డాక్టర్ బెజ్జంకి రవీందర్ జన్మదిన వేడుకలు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో సేవా పురస్కార్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, గౌరవ డాక్టరేట్ అవార్డులు అందుకున్న ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కరోనా కష్టకాలం నాటి నుండి ట్రస్ట్ ద్వారా చేపడుతున్న అన్నదాన,పలు సేవా కార్యక్రమాల్లో డాక్టర్ రవీందర్ తన సమయాన్ని సేవార్థంగా కేటాయించడం గర్వకారణమని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కత్తిరించి,పేదలకు, అన్నార్థులకు స్వీట్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ,ట్రస్ట్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాల్లో రవీందర్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం,రాజన్న దివ్యాశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఇదే స్ఫూర్తితో మున్ముందు ట్రస్ట్ నిర్వహించే సేవల్లో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజు, పాత నంతోష్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అహంకారానికి ప్రజల సమాధానం సిద్ధం

- సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో సీఎం ఫోటో పెట్టాల్సిందే
- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్





వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్‌లోని అగ్రహారం శ్రీ కన్వెన్షన్‌లో 371 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. "అది కేటీఆర్‌కు శాశ్వతంగా కేటాయించిన కార్యాలయం కాదు. ప్రభుత్వ ఆఫీస్‌లో సీఎం ఫోటో పెట్టడంలో తప్పేంటి? కేటీఆర్‌కు ముఖ్యమంత్రి ఫోటో పెట్టడంపై నామోషీ ఎందుకు? ప్రజలు ఆ విషయాన్ని సహించరు," అని వ్యాఖ్యానించారు.ఆయన మాట్లాడుతూనే బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. "ఇప్పటికీ తామే అధికారంలో ఉన్నట్లు కలలు కంటున్నారు. ఇదే వారి అహంకారానికి నిదర్శనం. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో జీరోగా మారారు," అని ఎద్దేవా చేశారు.ఇందిరమ్మ ఇళ్ల విషయానికి వస్తే, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇళ్లను మంజూరు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చి విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ పథకానికి ప్రత్యామ్నాయంగా, నేడు పేదలకు స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్నాం," అన్నారు.ప్రభుత్వం 3500 ఇళ్లను ప్రతి నియోజకవర్గానికి మంజూరు చేసిందని, ముంపు గ్రామాల ప్రజల కోసం రూ.240 కోట్లతో 4696 ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. "ఎవరూ ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. పేదలకు అండగా నిలవడమే మా లక్ష్యం," అని విప్ ఆది వెల్లడించారు.

## చెక్కపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో, బొల్లారం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ బాలసాని శ్రీనివాస్ గౌడ్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అదిల్ పాషా, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, నాయకులు బాలసాని దశరథం, సుద్దాల కైలాసం,బుర్ర నారాయణ,గుర్రం చంద్రయ్య, బుర్ర పరశురామ్, గోండ రఘుపతి,కాతుబండ లింగం, పోతుగంటి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ ద్వారానే రేషన్ సరుకులు పంపిణీ తహసిల్దార్ లక్ష్మీనారాయణ




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారానే బియ్యం సరుకులు పంపిణీ విధానంపై శ్రీకాళహస్తి తాసిల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ :జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దుకాణాల ద్వారానే ప్రజలకు రేషన్ సరఫరా చేస్తామని తెలిపారు. గతంలో చౌక దుకాణాల ద్వారా బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేదని. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీతనం లేకుండా పోయిందన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టేదని, ఇది గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నుంచి రేషన్ షాప్ వద్దని ప్రజలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తుందని తెలియజేశారు వృద్ధులు, దివ్యాంగులకు మాత్రమే రేషన్ డోర్ డెలివరీ జరుగుతుందని ఆయన వివరించారు.

## రూరల్ మండలంలోని 333 మందికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం, చెక్కపల్లి గ్రామంలో మంగళవారం 333 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో ప్రతి పేదవాడికి ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడిందన్నారు. వెంకటాంపల్లిలో పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభమైందని, 400–600 చదరపు అడుగుల ఇంటి నిర్మాణానికి దశలవారీగా నిధులు విడుదల చేస్తామని తెలిపారు.ఇల్లు నిర్మాణానికి ఉచిత ఇసుక అందిస్తామని, త్వరలో భూమిలేని వారికి స్థలాల కేటాయింపు జరగనున్నదని తెలిపారు. ఇప్పటివరకు 3500 ఇల్లు మంజూరయ్యాయని, రుద్రంగిలో మరో 1750 ఇల్లు అదనంగా మంజూరయ్యాయని వివరించారు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,రూ.500కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో పేదల పక్షంలో ప్రజా ప్రభుత్వం నిలుస్తోందని విప్ ఆది పేర్కొన్నారు.

## రోజుకు 8 గంటల పని అమలు చేయాలి

**టైం టెక్నో కంపెనీ కార్మికుల ఆందోళన**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ లోని టైమ్ టెక్నో కంపెనీలో 8 గంటల పనివిధానం కొనసాగించాలని కోరుతూ కంపెనీ కార్మికులు రోడ్డు ఎక్కారు. 12గంటలు పని చెయ్యమని కంపెనీ కార్మికులు కంపెనీ గేటు ముందు కూర్చొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏర్రా అశోక్ మాట్లాడుతు కంపెనీ యజమాన్యం కాంట్రాక్టర్లు కలిసి బలవంతంగా 12 గంటల పని విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నానని ఆరోపించారు. కార్మికులను బలవంతం చేయడం తోని కంపెనీ బయట ధర్నా చేయడం జరిగిందన్నారు టైం టెక్నో కంపెనీ డ్రమ్ముల కంపెనీ కావడం వల్ల ఎండ వేడి ఎక్కువ ఉంటుందని, ఈ సమయంలో 12 గంటల పని చేయడం అనేది సాధ్యమయ్యేటువంటి పని కాదని దానివల్ల కార్మికునికి ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు కాబట్టి కంపెనీ యజమాన్యం వెంటనే చర్చలు జరపాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంలో కంపెనీ యజమాన్యం తోని దఫా చర్చలు జరిగిన చర్చలు విజయవంతం కాలేదని బుధవారం తిరిగి ఉదయం 11 గంటలకు మరోసారి చర్చలు ఉంటాయని ఈ చర్చల్లో కంపెనీ యజమాన్యం, కాంట్రాక్టర్లు, సిఐటియు నాయకులు, కార్మికులతోని ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నరేష్, కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలపై సీఎం రేవంత్ ఆరా



- హైదరాబాద్ సహా తెలంగాణలో దంచి కొడుతున్న వానలు
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చర్యలు చేపట్టాలని సూచన
- అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశం
- వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేసిన సీఎం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోకి ప్రవేశించిన రుతుపవానలు జోరుగా విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షాలు పడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. అయితే సాయంత్రానికి మిగతా ప్రాంతాల్లో కూడా జల్లులు మొదలయ్యాయి. ముఖ్యమంగా హైదరాబాద్‌లో సాయంత్రం ఆరు గంటల నుంచి వానలు పడుతున్నాయి. ఉదయం నుంచి ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు సాయంత్రానికి ఉపశమనం పొందారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ అత్యవసర కాన్ఫరెన్స్‌లో ప్రధానంగా ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, రుతుపవనాలు, వానాకాలం పంటల సాగు.. నాలుగు అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హైదరాబాద్ పరిధిలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని, జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు కలిసి పని చేయాలని తెలిపరు. రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బంది, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రటర్ సిటీతో పాటు అన్ని జిల్లాల్లో ఎప్పటికప్పుడు వర్షాల పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా రుతుపవనాలు 15 రోజులు ముందుగా వచ్చాయని, దానికి అనుగుణంగా సన్నద్ధమై ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వానలు ముందుగా రావడం వల్ల కొన్ని చోట్ల ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తాయని, రైతులు ఆందోళన చెందారని అన్నారు. మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరణను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైనన్ని లారీలతో రవాణా చేయాలని, అవసరమైతే స్థానికంగా గోదాములు అద్దెకు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'యాసంగిలో గతంలో ఎన్నడూ లేనంత ధాన్యాన్ని ప్రభుత్వం ఈసారి కొనుగోలు చేసిందని గుర్తు చేశారు రేవంత్. గతేడాది 42 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొంటే, ఈసారి ఇప్పటికే 64.50 లక్షల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇప్పటికే 90 శాతం సేకరణ పూర్తయింది...' అని ముఖ్యమంత్రి వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 48 గంటల్లో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించామని, ఈ సీజన్లో ఇప్పటికే రూ.12184 కోట్లు చెల్లించామన్నారు. అధికారులు, జిల్లాల్లో కలెక్టర్లు సమర్థంగా పని చేయటం వల్లనే ప్రభుత్వం ఈ విజయం సాధించిందని వారిని అభినందించారు. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో ఈ ఏడాది 2.75 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి సాధించటం, మన రైతులు సాధించిన విజయమని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగస్వామ్యం పంచుకున్న వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్ విభాగాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఏడాది ముందుగా వచ్చిన వర్షాలతో ధాన్యం సేకరణకు అక్కడక్కడ ఆటంకం కలిగిందని అభిప్రాయపడ్డారు సీఎం. గతేడాదితో పోలిస్తే 21.50 లక్షల టన్నుల ధాన్యం ఎక్కువగా కొనుగోలు చేశామని, మరో నాలుగైదు లక్షల టన్నుల ధాన్యం రైతుల వద్ద మిగిలి ఉందని, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను ఆదేశించారు. 33 జిల్లాల్లో 21 జిల్లాల్లో ధాన్యం సేకరణ విజయవంతంగా సాగిందని, 12 జిల్లాల్లో అక్కడక్కడ ఆందోళనలు జరిగినట్లు దృష్టికి వచ్చిందని, కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళితే ఈ సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి అన్నారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న ఘటనలు పెద్దగా ప్రచారంలోకి వస్తున్నాయని, కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత ఆందోళనలు జరుగుతున్నాయని అన్నారు. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేసిన ఘటనను ఉదాహరించారు. అందుకే కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను దాచిపెట్టకుండా వెల్లడించాలని, కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాలనాపరంగా తప్పులు జరిగితే, వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలని, తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వాలని అన్నారు. ఉద్దేశపూర్వకంగా విష ప్రచారం చేసే వారిపై కేసులు పెట్టేందుకు వెనుకాడ వద్దని అన్నారు. వానాకాలం ముందుగా వచ్చిందని, ఇప్పటికే ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉండటంతో రాష్ట్రంలో సుభిక్ష వాతావరణం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సీజన్ ముందుకు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాలో విత్తనాలు, ఎరువులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, బఫర్ స్టాక్ ఉందా లేదా చూసుకోవలని, కలెక్టర్లు ఏరోజుకారోజు సమీక్షించుకోవాలని ఆదేశించారు. ఎరువులు విత్తనాలను బ్లాక్ మార్కెట్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని చెప్పారు. అవసరమైతే కల్తీ విత్తనాల నేర చరిత్ర ఉన్న వారిపై పీడీ యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు. ఎరువులు, విత్తనాల నిల్వలు, కల్తీల విత్తనాలను అరికట్టేందుకు వీలుగా జిల్లాలో పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోవాలని సూచించారు. గతంలో ధరణి రాష్ట్రంలో రైతులపాలిట భూతంగా మారిందని, కొత్తగా ప్రజాప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంగా ఉందని అన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన మండలాల్లో విజయవంతంగా అమలవుతున్న భూభారతిని త్వరలోనే రాష్ట్రమంతటా అమలు చేస్తామని చెప్పారు. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయాలని, రైతుల సమస్యలకు పరిష్కారాలను సూచించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు రాష్ట్రమంతటా మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. అన్ని జిల్లాల ఇన్చార్జీ మంత్రులు రెవిన్యూ సదస్సుల నిర్వహణ షెడ్యూలు, ప్రణాళికను రూపొందించుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. నిరుపేదలు ఇల్లు కట్టుకుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, కలెక్టర్లు తమ పనితీరును బాధ్యతగా నిర్వర్తించి ఈ పథకాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల తుది జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీల ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దార్, ఎంపీడీవో, కార్మిక అధికారి , స్వయం సహాయక సంఘం సభ్యులతో ఈ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేస్త్రీల ఛార్జీలు, స్టోన్ మెటల్ వంటి ధరలను కట్టడి చేసే బాధ్యతను ఈ కమిటీ చేపడుతుందన్నారు. ఇసుక దందాతో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉచిత ఇసుక కూపన్లను సకాలంలో అందించాలని, లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల తయారీకి ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. నిరుపేద లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా తక్కువ ఖర్చుతో ఇండ్ల నిర్మాణం జరిగే కొత్త సాంకేతికతను అనుసరించాలని చెప్పారు. మండల కేంద్రంలో ఉన్న మోడల్ ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు చూపించాలని కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లాల ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి సూచించారు. ధాన్యం సేకరణ, భూభారతి రెవెన్యూ సదస్సులు, వానాకాలం పంటల సాగు సన్నద్ధ ప్రణాళికపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించాలని చెప్పారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 1 నాటికి జిల్లాల వారీగా ఈ అంశాలన్నింటితో పూర్తి నివేదికను తనకు అందించాలని మంత్రులకు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి సూచించారు. అదే రోజున సెక్రెటేరియట్లో మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమై వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చిద్దామని చెప్పారు.

ముందుగా వచ్చిన వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు వచ్చే ప్రమాదముంటుందని ముఖ్యమంత్రి వైద్యారోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ఏజెన్సీ ఏరియాలు, అటవీ ప్రాంతాలున్న జిల్లాల కలెక్టర్లు ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు కూడా నమోదవుతున్నాయని, అన్ని జిల్లాల్లోనూ సీజన్కు అనుగుణంగా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే, జర్నలిస్టులు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్ )** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఐటీ మరియు పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని జర్నలిస్ట్ సోదరులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఉప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఉప్పల్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టి కి వచ్చిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నరోత్తం రెడ్డి పాల్గొన్నారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ గుండెపోటుతో మృతి



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటుతో మృతి చెందారు. కొద్దీ రోజులుగా అనారోగ్యంతో ఏఐజీ చికిత్స పొందుతున్న మదన్ లాల్, వైసీపీ నుండి 2014 లో వైరా నుండి ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. ఆతర్వాత కొద్దీ కాలానికి బీఆర్ఎస్ చేరారు. 2018, 2023 లో జరిగిన ఎన్నికల్లో వైరా నుండి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీచేసిన ఓటమి చెందారు. ప్రస్తుతం వైరా బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ గా కొనసాగుతున్నారు. మదన్ లాల్ స్వగ్రామం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం ఈర్లపూడి గ్రామం. మదన్ లాల్ ఈర్లపూడి సర్పంచ్ గా పనిచేసి ఆతర్వాత వైసీపీలో చేరి 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మదన్ లాల్ భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్యను మంజుల,మృగేందర్ లాల్,కుమార్తె మనీషాలక్ష్మి. కుమారుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ తమిళనాడు క్యాడర్, కోడలు కూడా ఐఏఎస్ అధికారి.

## మళ్లీ తమ స్థావరాలకు తిరిగొస్తున్న ఉగ్రవాదులు

### - బీఎస్ఎఫ్ అలర్ట్

- ఆపరేషన్ సిందూర్ తర్వాత పీఓకేలోని ఉగ్ర స్థావరాలకు మళ్లీ చేరుకుంటున్న ముష్కరులు
- చొరబాట్లకు ఉగ్రవాదులు యత్నించే అవకాశం ఉందని బీఎస్ఎఫ్ వెల్లడి
- నియంత్రణ రేఖ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి నిఘా పటిష్టం



**న్యూఢిల్లీ (ప్రశ్నన్యూస్)** ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని (పీఓకే) తమ శిక్షణ శిబిరాలు, స్థావరాలకు ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో తిరిగి చేరుకుంటున్నారని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) మంగళవారం వెల్లడించింది. ఈ పరిణామాల నేపథ్యంలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ), అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ) వెంబడి ఉగ్రవాదుల చొరబాట్లు పెరిగే ప్రమాదం ఉందని, భద్రతా సంస్థలన్నీ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మీడియా సమావేశంలో బీఎస్ఎఫ ఇన్స్‌పెక్టర్ జనరల్ (ఐజీ) శశాంక్ ఆనంద్ మాట్లాడుతూ, "కశ్మీర్, జమ్మూ ప్రాంతాల్లోని నియంత్రణ రేఖతో పాటు, జమ్మూలోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద కూడా వివిధ రకాల నిఘా సమాచారం నిరంతరం అందుతూనే ఉంది. ఇటీవలి కాలంలో ఇది మరింత స్పష్టంగా గమనిస్తున్నాం" అని తెలిపారు. ఉగ్రవాదులు ఎప్పుడు, ఎక్కడ చొరబాటుకు ప్రయత్నిస్తారనే దానిపై ప్రస్తుతం కచ్చితమైన సమాచారం లేనప్పటికీ, ఉగ్రవాద సంస్థలు చొరబాట్ల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని నిరంతరాయంగా నిఘా వర్గాల నుంచి సమాచారం అందుతోందని ఆయన వివరించారు.

"వారు తమ శిబిరాలకు తిరిగి చేరుకుంటున్నారు, కొత్తవారికి శిక్షణ ఇస్తున్నారు. భద్రత తక్కువగా ఉందని భావించిన చోటల్లా చొరబడేందుకు ప్రయత్నిస్తారు. నియంత్రణ రేఖ అయినా, అంతర్జాతీయ సరిహద్దు అయినా, అన్ని ప్రాంతాల్లో మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ఆనంద్ నొక్కి చెప్పారు.

# జ్యోతిష్యంతో జాతకం మారుతుందా.?

- దోపిడీకి తెగబడ్డ దొంగ బాబాలు శివసత్తులు, ముర్షత్ లు, మంత్రగాళ్లు
రేణుకమ్మా సాక్షిగా రోగాలు మటుమాయం దొంగ బాబాల శపథాలు

- అమాయకులు ఉన్నంతకాలం అవకాశవాదులు ఆడుకుంటారు.
- ఉన్న జబ్బు పక్కకు పెట్టి, కొత్త సమస్యకు తెరలేపే బాబాలు.
- ఏడాదికి "365"రోజులు కానీ వీరి చేసే "360"వ్యాధులకు మూలికలు ఇస్తారు.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో నలుమూలల ఉన్న ప్రజలు సనాతన ధర్మాన్ని అనుసరించి,భగవంతునికి "దీప ధూప నైవేద్యం" సమర్పిస్తూ,ప్రతి రోజూ ఆరాధన చేస్తుంటారు.ఇదిలా ఉంటే గ్రామాల్లో ఉండే అమాయక ప్రజలను ఆసరాగా చేసుకొని మూఢనమ్మకంతో రుగ్మతలు తొలగుతాయి అంటూ దొంగ బాబాలు, శివసత్తులు, ముర్షత్ లు, మంత్రగాళ్ల ప్రతి ఊరిలో ఒకరు తప్పని సరిగా దర్శనమిస్తారు.వీరి మాయ మాటలతో అందర్నీ లొంగదీసుకోవడం వీరి నైజాం. వీళ్ళ దగ్గరికి ఎవరైనా వెళ్లారు అంటే మీకు మీ బంధువులు శత్రువులు చేతబడి చేశారంటూ వెయ్యిల నుండి లక్షల వరకు వసూలు చేస్తారు. వాస్తవానికి వీళ్లు చేసే పూజల అమాగ్రి ఖర్చు 500 లోపే ఉంటుంది కానీ అమాయక ప్రజలనుండి మినిమం 30వేలు, 50 వేలు, లక్ష ఇలా వాళ్ళ నోటికి ఎంత వస్తే అంత వసూలు చేస్తూ ఇది ఒక దందాగా మార్చేశారు. వీళ్లు ప్రజలకు మంచి చేసి ఇది దేవుడు ఎరువు వాళ్లని నిలువునా దోచుకోవడమే నిలవృత్తిగా మార్చుకున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. భక్తి తో భగవంతుని పూజించాల్సిన మనుషులు, అనవసరమైన మూఢనమ్మకాలతో కొత్త సమస్యలు తెచ్చుకుంటున్నారు. ఒకరిమంచి కోసం మరొకరిని బలి ఇస్తున్నారు. ఇలా వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్న సమయంలో పాలకులు,అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కొన్ని స్వచ్ఛంద సంస్థలు పేర్కొంటున్నాయి. ఊర్లోలాంటి ప్రాంతంలో సైతం అవగాహనతో వ్యవహరించడం ద్వారా "దొంగ బాబాల"ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.అందుకనే నగరానికి చేరుతున్న గమ్మత్తైన జ్యోతిష్య వేదికలు.ఈ నేపథ్యంలో రాచకొండ కమిషనర్ రేటు పరిధిలో ఉన్న నాగోల్ పోలీసు స్టేషన్ పరిధిలోని "గురూజీ సాయి రాజ్" అనే జ్యోతిష్యుడు కుటుంబ సమస్యలు తీరుస్తానని నమ్మబలికి ఓ అమాయక దంపతుల నుంచి రూ.32,000 నగదు,ఐదు తులాల బంగారం అపహరించాడు.దీంతో బాధితురాలు గుండు రజని ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుకున్నారు.ఈ క్రమంలో నాగోల్ లోని ఆనంత వీరారెడ్డి కాలనీకి చెందిన గుండు రజని తన భర్త ప్రవర్తనలో మార్పులు రావడంతో మార్చి 16, 2025న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జ్యోతిష్యాలయం నడుపుతున్న సాయి రాజ్‌ను సంప్రదించింది.ఇలాంటి విషయాల్లో మూడో వ్యక్తి ప్రమేయం ఉందని చెప్పిన సాయి రాజ్, సమస్య పరిష్కారానికి పది వేల నగదు డిమాండ్ చేశాడు.బాధిత మహిళా రజని తన నగలను తాకట్టు పెట్టి ఆ మొత్తాన్ని చెల్లించింది.రెండు రోజుల తర్వాత పూజలు చేస్తానని చెప్పిన సాయి రాజ్, అదనంగా 22,000 డిమాండ్ చేశాడు.రజని మరోసారి తన నగలు తాకట్టు పెట్టి, ఆన్ లైన్ ద్వారా నగదు సిరిగరి సాయి కుమార్ ఖాతాకు బదిలీ చేసింది. ఆ తర్వాత నిమ్మకాయలో అల్యూమినియం షీట్ పెట్టి మంచం కింద ఉంచమని, రెండు రోజుల తర్వాత సమస్యకు కారణమైన వ్యక్తి పేరు షీట్ పై కనిపిస్తుందని సాయి రాజ్ చెప్పాడు. అయితే, రెండు నిమ్మకాయను తెరిచి చూసినప్పుడు షీట్ కనిపించలేదు.సాయి రాజ్ తన గురూజీని సంప్రదించమని రజనికి సూచించాడు. రజని పరిస్థితి క్లిష్టంగా ఉందని, వశీకరణ పూజ చేయాలని గురూజీ సలహా ఇచ్చాడు.మూడు దశల పూజలో భాగంగా, మొదటిది భర్తతో సంబంధాలు మెరుగుపడటానికి బంగారంతో వశీకరణ పూజ, రెండవది మూడో వ్యక్తి ప్రభావం తొలగించడానికి అడవిలో చెట్టు కింద నిమ్మకాయలు ఉంచే పూజ, మూడవది భర్తలోని ఆత్మహత్య ఆలోచనలను తొలగించడానికి ముడు మేకలను బలిచ్చే పూజ అని చెప్పాడు.ఈ పూజలు చేయకపోతే భర్తను శాశ్వతంగా కోల్పోతావని భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరించాడు.భర్తను కొల్పోతున్ననని భయపడిన రజని,తన అత్తకి సంబంధించిన ఐదు తులాల బంగారు ఆభరణాలను సాయి రాజ్‌కు అప్పగించింది.మొదటి పూజ తర్వాత బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి మిగిలిన పూజలు చేస్తానని సాయి రాజ్ చెప్పాడు.ఆ తర్వాత కూడా రజనికి గురూజీ సాయి రాజ్,అతని గురూజీ నుండి పదే పదే కాల్స్ వస్తునే ఉన్నాయి.ఇన్ని సార్లు ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని గమనించిన తర్వాత ఆలోచిస్తే మోసపోయానని గ్రహించిన రజని నాగోల్ పోలీసుల ఆశ్రయించి జరిగిన విషయాన్ని అధికారులకు చెప్పి, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది.ఫిర్యదు స్వీకరించిన పోలీసులు క్రై నెంబర్: 338/2025 అండర్ సెక్షన్ 316(2),318(4) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు. కానీ ఇప్పటి వరకు నిందితులను అరెస్టు చేయాలేదు.పూజారి పరారీలో ఉన్నాడని నాగోల్ సిఐ: సూర్య నాయక్ తెలిపారు.ఇప్పటికైనా మూఢనమ్మకాలు వదిలి, ఏమైనా ఇబ్బందులు ఉంటే వైద్యులను సంప్రదించాలి అంతేగానీ ఉన్న సమస్యను పెద్దది చేసుకోకుడదని మానసిక నిపుణులు చెబుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588